జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ | ఆదివారం 23 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :220 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## న్యాయసేతు అనేది ఒక వారధి

- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- వేగవంతమైన ఆర్థిక పురోగతికి పటిష్ఠమైన న్యాయ వ్యవస్థలే వెన్నెముక
- ఢిల్లీలో జరిగిన 11వ బ్రిక్స్ ఫ్లస్ లీగల్ ఫోరంలో పాల్గొన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- అక్కడ న్యాయనామిక్స్, న్యాయ సేతు అనే పదాలను పరిచయం చేసిన ప్రధాన న్యాయమూర్తి



## విమాన ప్రయాణికులకు బిగ్ రిలీఫ్

- ఇకపై 'ఈ-బోర్డింగ్ పాస్' ఉంటే చాలు!
- ఎయిర్‌పోర్టుల వద్ద బోర్డింగ్ పాస్‌పై కేంద్రం కీలక నిర్ణయం
- అంతర్జాతీయ విమాన ప్రయాణికులు ఇకపై ఫిజికల్ బోర్డింగ్ పాస్‌ను తీసుకురావాల్సిన అవసరం లేదని వెల్లడి





## వందేమాతరంపై దేశవ్యాప్తంగా కార్యక్రమాలు

- కాంగ్రెస్ నిర్ణయాన్ని ఖండిస్తూ బీజేపీ తీర్మానం
- జాతీయ గేయం చరిత్ర, వారసత్వంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తామని పార్టీ వెల్లడి
- వందేమాతరం రెండు చరణాలే పాడుతామంటూ కాంగ్రెస్ చేసిన ప్రకటనను ఖండిస్తూ మరో తీర్మానానికి పార్టీ ఆమోదం



## ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తాం

- వెలిగొండ నిర్వాసితుల మూడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్ల పరిహారం చెల్లింపు
- 3 దశాబ్దాల కల నెరవేరుతున్నందుకు నిర్వాసితులు హర్షం

**అమరావతి**

ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా వెలిగొండ టన్నెళ్ల నుంచి 10.5 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు విడుదల చేస్తారని చెప్పారు. వెలిగొండ నిర్వాసితులకు మూడో విడతలో భాగంగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్ల పరిహారాన్ని క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు అందజేశారు. అనంతరం మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. వెలిగొండ అన్ని పనులు పూర్తి చేసి - మిగతా3లో

# స్వచ్ఛత మనందరి బాధ్యత

- త్వరలోనే అనకాపల్లి, విశాఖకు గోదావరి నీళ్లు తెస్తాం: సీఎం చంద్రబాబు
- అనకాపల్లి జిల్లాలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు
- అభివృద్ధి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు, కంపెనీలే కాదు స్వచ్ఛమైన ప్రాంతాలన్న ముఖ్యమంత్రి
- స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు



**అమరావతి**

విశాఖకు మించి అనకాపల్లికి పెట్టుబడులు వస్తున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. స్టీల్ సిటీ నిర్మాణం కాబోతుందని, భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా అనకాపల్లి మారబోతుందన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం ఎ.కోడూరులో పర్యటించిన సీఎం ప్రజావేదికలో మాట్లాడారు. ప్రతి గ్రామం జీరో వేస్ట్ పంచాయతీగా తయారు కావాలన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రమంతా చెత్తమయం చేశారని ప్రస్తుతం ఆ చెత్తను తొలగించే పనులు ఊపందుకున్నాయన్నారు. చెత్త నుంచి కంపోస్ట్, కరెంట్, గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. - మిగతా3లో



## న్యాయమూర్తులు దేవుళ్లు కాదు

- ప్రతి తీర్పు సరైనదిగా ఉండకపోవచ్చు
- జస్టిస్ సంజయ్ కరోల్
- వీడ్కోలు ప్రసంగంలో జస్టిస్ సంజయ్ కరోల్ కీలక వ్యాఖ్యలు
- న్యాయమూర్తులు దేవుళ్లు కాదన్న జస్టిస్ సంజయ్
- చట్టాన్ని మాత్రమే కాదని, న్యాయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలన్న జస్టిస్ కరోల్

## 'ఇది ఎలాంటి 'ఆత్మనిర్భర్ భారత్'

- పండగ ముందు ప్రజలపై భారం'
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఫైర్
- చక్కెర ధరలను పెంపుపై ప్రభుత్వంపై మండిపడ్డ కాంగ్రెస్
- పండుగల సీజన్‌కు ముందే సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని ఆరోపణ



## సమాజంలో సమూల మార్పులు విద్యతోనే సాధ్యం

- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల క్లస్టర్ సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేశ్
- మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను మార్చుకోవాలని సూచన
- ప్రతీ ఉపాధ్యాయుడు ఏఐపై అవగాహన పెంచుకోవాలని వ్యాఖ్య



**అమరావతి**

సమాజంలో మనం కోరుకున్న సమూల మార్పులు ఒక్క విద్యతోనే సాధ్యమవుతాయని విద్యాశాఖ మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అందుకే తాను కీలకమైన విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించానని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను మార్చుకోవాలన్నారు. విజయనగరం జిల్లా దాసన్నపేటలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలను లోకేశ్? వివరించారు. ప్రతీ ఉపాధ్యాయుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్? పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. తాను కూడా విద్యాశాఖ సమర్థ నిర్వహణకు ఏఐపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకుంటున్నట్లు తెలిపారు. - మిగతా3లో




# లోకల్ పోల్స్ కోసం జనసేన ప్లాన్

- స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కీలక వ్యాఖ్యలు
- 2024 సార్వత్రిక ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన వ్యూహం కేవలం ఆ ఎన్నికలకే వర్తిస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం అదే ఫార్ములా ఉండబోదు
- ప్రాంతాలవారీ రాజకీయ, సామాజిక సమీకరణాల ఆధారంగా జనసేన వ్యూహం స్వతంత్రంగా, ప్రభావశీలంగా ఉంటుందని స్పష్టం
- ఐదేళ్ల పాటు పార్టీ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన జనసైనికులు, వీర మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేలా రాబోయే స్థానిక ఎన్నికల్లో అడుగులు వేయాలని పవన్ పిలుపు

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పార్టీ నాయకత్వానికి, ఎమ్మెల్యేలకు అత్యంత స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో పాల్గొన్న ఆయన, స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన వ్యూహం కేవలం ఆ ఎన్నికలకే వర్తిస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం అదే ఫార్ములా ఉండబోదని తేల్చిచెప్పారు. ప్రాంతాలవారీ రాజకీయ, సామాజిక సమీకరణాల ఆధారంగా జనసేన వ్యూహం స్వతంత్రంగా, ప్రభావశీలంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఐదేళ్ల పాటు పార్టీ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన జనసైనికులు, వీర మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేలా రాబోయే స్థానిక ఎన్నికల్లో అడుగులు వేయాలని పవన్ పిలుపునిచ్చారు. 2021 స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అరాచకాలను ఎదిరించి జనసేన కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డ విషయాన్ని, అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి చారిత్రాత్మక విజయానికి క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు చేసిన అసమాన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. పార్టీ కోసం నిలబడిన ప్రతి కార్యకర్త రాజకీయ బలోపేతమే లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనకు మెరుగైన అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక ఎన్నికల విధివిధానాల రూపకల్పన కోసం 9 నుంచి 11 మంది ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు అధినేత ప్రకటించారు. నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, జనసేన పోటీ చేయడానికి తగిన - మిగతా3లో

# నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో “గ్రామ సేవ గ్రామ ఆరోగ్య యాత్ర” విజయవంతం



**గుంతకల్లు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** మండలం దోసలుడికి గ్రామంలో నారాయణ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో “గ్రామ సేవ గ్రామ ఆరోగ్య యాత్ర” కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చారు. గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి సూచనల మేరకు, గుంతకల్లు టీడీపీ అసెంబ్లీ అధికార ప్రతినిధి బండారి పురుషోత్తం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో పేద మరియు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ఖర్చుతో వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బీపీ పరీక్షను ఉచితంగా, ఎఫ్ బి ఎస్ మరియు పీపీబిఎస్ పరీక్షలను ఒక్కొక్కటి కేవలం రూ15కే నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందుగానే ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించ డం ఎంతో ముఖ్యమని ట్రస్ట్ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మరియు ట్రస్ట్ వైద్య బృందం కమిటీ సభ్యులు ఆర్ నారాయణ నాయక్, నారాయణస్వామి,సుబ్రహ్మణ్యం, నారాయణరెడ్డి, దస్తగిరి, టీడీపీ నాయకులు, సొసైటీ డైరెక్టర్ వై. సుబ్బయ్య, సంజప్ప, రవికుమార్, టీడీపీ గ్రామ అధ్యక్షులు శేఖర్, యువత వీరేష్, విజయకుమార్, కొదండ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద మరియు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆరోగ్య సేవలను అందించడమే నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిం చిన ప్రజాప్రతినిధులకు, గ్రామ పెద్దలకు, నాయకులకు, ఆరోగ్య సిబ్బందికి మరియు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలందరికీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం చూసి ముసళ్ళు నవ్వుకుంటున్నాయి

రాయచోటి స్థానిక ఎన్నికల్లో మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మొత్తం స్థానాల్లో టిడిపి విజయ దుందుభి

ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ భాష

అర్చన విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మరియు మాజీ కౌన్సిలర్. మదన్ మోహన్ రెడ్డి

గాజుల ఖాదర్బాషా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు



**రాయచోటి ఆగస్టు 22 ప్రజా జ్యోతి** వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి స్థానిక ఎన్నికల్లో యుద్ధం చేద్దామనడం హాస్యాస్పదమైన విషయమని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. శనివారం నాడు గాజుల ఖాదర్ బాషా మరియు మదన్ మోహన్ రెడ్డి ఇరువురుముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుమరియు మంత్రివర్యులునారా లోకేష్ బాబు గారు మరియు గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిగారి తమ్ముడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి సూచన మేరకు రాయచోటి నందు గల 103..104 వ బూతు నందు ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ భాషా మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వం అధికార బలంతో బలవంతపు ఏకగ్రీవాలు చేయించి అక్రమ కేసులు బనాయించి ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని తీవ్రంగా దుయ్యబట్టారు స్థానిక ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం 94% పైగా స్థానాలు గెలిచి విజయ కేతనం ఎగురవేస్తామని తెలిపారు అనంతరం మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూకూటమి ప్రభుత్వంలో ప్రతి పల్లె అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని గతంలో ఎన్నడు లేని విధంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అవసరమైన నిధులను కేటాయిస్తున్నారని తెలిపారు రాయచోటి నియోజకవర్గం లో వచ్చే స్థానిక ఎన్నికల్లో టిడిపి విజయ దుందుభి మోగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ అమావాస్య రెడ్డయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు అమీర్ భాష రెహమాన్ రాజు పెంచలయ్య రోషా హైదర్ అలీ తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సమ్మె నోటీసులు అందిస్తున్న మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్

**మా సమస్యలు పరిష్కరించేదాకా ఉద్యమం ఆపేదే లేదు....**

**కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కో ఛైర్మన్ టి.జోగారావు**









**కూనవరం,ఆగష్టు22( ప్రజా జ్యోతి )**ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె రెండవ రోజు కు చేరుకుంది.సమ్మె నోటీస్ లో పేర్కొన్న తేదీ ప్రకారంగా ఉద్యోగులు సమ్మె నోటీస్ లను జిల్లా అధికారులకు, జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ లకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్స్ కి అందజేయడం జరుగుతుంది, రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం అన్ని జిల్లాల్లో విజయవంతంగా నడుస్తున్నది ఈ సమ్మె నోటీస్ లను అందించే కార్యక్రమాన్ని ఆదివారం వరకు కొనసాగించి సోమవారం నుండి నల్ల బ్యాడ్జెస్ ధరించి ఉద్యోగులు డ్యూటీలకు హాజరు అవుతారని అని అన్నారు ఈ సమ్మె కార్యక్రమం ఆగస్టు 8వ తేదీ వరకు కొనసాగి అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే డ్యూటీ బైకట్ చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కో ఛైర్మన్ (ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు)తుష్టి జోగారావు పేర్కొన్నారు.

1) కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని
2) రెగ్యులర్ అయ్యేవరకు 100% గ్రాస్ సాలరీ ఇవ్వాలని
3) ఈ పి యాప్ సౌకర్యం కల్పించాలని
4) ముచువల్ రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ అవకాశం కల్పించాలి
5) కాంట్రాక్ట్ ఉద్యోగి డ్యూటీ చేస్తూ మరణిస్తే 50 లక్షలు ఎక్స్ గ్రాసియా ఇచ్చి, కుటుంబం లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి ఇలా ఇంకా కొన్ని రకాల న్యాయమైన డిమాండ్ లతో ఈ సమ్మె కార్యక్రమం చేస్తున్నామని తెలియజేశారు, దశాబ్దాలుగా కాంట్రాక్ట్ ఉద్యోగులు గా చేస్తూ వయస్సు పెరిగిపోతుందని అయిన రెగ్యులర్ చేయకపోవడం ప్రభుత్వానికి ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోక పోవడం వలన మేము సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని తెలియజేశారు, మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు కాని మా సమస్యలను పరిస్కరించక పోవడం వలన తప్పని పరిస్థితిలో సమ్మె చేయాల్సి వస్తుందని అన్నారు అందులో భాగంగానే జిల్లా డి యం హెచ్ ఓ లకు, డి సి హెచ్ ఎస్ లకు మరియు పోలవరం జిల్లా లో గల ఏరియా హాస్పిటల్, సి హెచ్ సి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో కూడా సూపరింటెండెంట్ లకి, మెడికల్ ఆఫీసర్స్ కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని తెలిజేశారు అదే కార్యమాన్ని సి హెచ్ కూనవరం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి దేవి ప్రసన్న కుమారి(ల్యాబ్), వై అనసూర్య (స్టాఫ్ నర్సు), పి రాజమణి (స్టాఫ్), యం తులసి (స్టాఫ్), డి దిలీప్ (ఎక్స్ రే), తదితరులు పాల్గొన్నారు

## పూల చింతలో రేఖా నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**నందవరం, ఆగస్ట్ 22(ప్రజాజ్యోతి ):** పూలచింత గ్రామం లో ఆర్థోపెడిక్ డాక్టర్ కార్తీక్, గ్రామ టిడిపి నాయకులు బడే గురుస్వామి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు ఉచిత వైద్యం అందజేయడమే లక్ష్యమని రేఖా నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఆర్థోపెటిక్ డాక్టర్ కార్తీక్ అన్నారు.గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు గ్రామ ప్రజలకు ఆర్థోపెటిక్ డాక్టర్ కార్తీక్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆర్థోపెటిక్ డాక్టర్ కార్తీక్ మట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో ఎక్కువ మంది పేద ప్రజలు చికిత్స వైద్యం పొందాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 350 మందికిపై గా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరంలో రోగులకు ఈసీజీ, బీపీ, రక్త పరీక్షలు చేసినట్లు డాక్టర్ కార్తీక్ తెలిపారు. ఈ హాస్పిటల్ మేనేజర్ యుగంధర్ భాష,పాఠశాల ఉపాధ్యాయులు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్దిలేటి స్వామి ఆలయానికి భక్తుల విరాళాలు



**బేతంచెర్ల:ఆగస్టు22,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు విరాళాలు అందజేశారు. ఈ విషయాన్ని ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు, చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య తెలిపారు. శనివారం కర్నూలుకు చెందిన వెంకట చంద్ర, దివ్యజ్యోతి దంపతులు ఆలయంలో నిత్య అన్నదానానికి రూ.10,116 విరాళంగా అందజేశారు. డోన్ మండలం కనపకుంట గ్రామానికి చెందిన జయపాల్ రెడ్డి, లక్ష్మీదేవి దంపతులు ఆలయ అభివృద్ధికి రూ.50,100, డోన్‌కు చెందిన అప్పేచర్ల మహేష్ రూ.10,000 విరాళంగా అందించారు. విరాళాలు అందజేసిన దాతలకు ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్ల ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలను అభినందించారు.

## ఎమ్మిగనూరు లో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**ఎమ్మిగనూరు, ఆగస్ట్ 22(ప్రజాజ్యోతి ):**పట్టణంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానుల తరఫున చిరంజీవికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వయంకృషితో సినీ రంగంలో అగ్రస్థానానికి ఎదిగి కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న చిరంజీవి.. సేవా కార్యక్రమాలతోనూ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అభిమానూలు పేర్కొన్నారు. రక్తదానం, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడంతో పాటు ప్రకృతి విపత్తులు, కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలిచారని కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా సినీ రంగంలో తనదైన ముద్ర వేసిన చిరంజీవి.. క్రమశిక్షణ, అంకితభావం, నిరాడంబరతకు ప్రతీకగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, చిన్న ఆకుల నాగరాజు, మక్బుల్, లక్కీ ఖలీల్ , శంకర్, పార్టు, ఈరన్న, వెంకటేష్,అరవింద్ గౌడ్,మూగతి ఈరన్న, మహానంది, జనసేన నాయకులు నాగరాజు, రవికుమార్, రాజు, విజయ్, అనిల్, ఈరన్న, సునీల్, రెహమాన్, ఎర్రన్న, రుక్మాన్, తదితరులు పాల్గొన్నారు..

## గుమ్మళ్లదొడ్డిలో ఆక్టోపస్ బృందం రెక్కీ, మాక్ డ్రిల్:






**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి)ఆగస్టు 22:** ఆంధ్రప్రదేశ్ మంగళగిరి ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆక్టోపస్ ఆదేశాల మేరకు, ఉగ్రవాద దాడులు వంటి అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి గ్రామంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఐఓసీ రాజమండ్రి టెర్మినల్ వద్ద ఆక్టోపస్ బృందం రెక్కీ, మాక్ డ్రిల్ నిర్వహించింది. ముప్పు అంచనాను పరిగణనలోకి తీసుకుని అత్యవసర పరిస్థితుల్లో వివిధ శాఖలు సమన్వయంతో వేగంగా స్పందించే విధంగా ఈ మాక్ డ్రిల్ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాల ఏర్పాట్లు, 108 అంబులెన్సుల మోహరింపు తదితర అత్యవసర వైద్య సేవలపై ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో క్షతగాత్రులకు తక్షణ వైద్య సేవలు అందించడం, అంబులెన్సుల ద్వారా ఆసుపత్రులకు తరలించడం, పోలీసు మరియు ఇతర శాఖల సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టడం వంటి అంశాలపై సిబ్బంది తమ సన్నద్ధతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గోకవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బి.నాగమణి, పోలీస్ సిబ్బంది గోకవరం వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆక్టోపస్ బృందం సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెస్టర్న్ డి ఎఫ్ సి పై తొలి డబుల్ స్టాక్ లాంగ్-హాల్ కంటైనర్ రైలు

**మార్గం:** జేఎన్ పిటి ముంబై నుంచి వడోదర వరకు -- 422 కి.మీ.
**లోడ్:** 360 టిఈయు ఎస్
**రైలు నిర్మాణం:** రెండు రేక్‌లను కలిపి నడిపించారు
**కంటైనర్లు:** ఒక్కో రేక్‌లో 45o1 కంటైనర్లు మొత్తం బరువు: 3,922 టన్నులు

**గుంతకల్లు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** జేఎన్ పిటి ముంబై నుంచి తొలి డబుల్-స్టాక్ లాంగ్-హాల్ కంటైనర్ రైలును నడిపిన భారతీయ రైల్వే వడోదర డివిజన్‌లోని వర్నామా జూచీజూ= +జు టెర్మినల్‌కు 422 కి.మీ. దూరం వరకు 360 ుజుఖం కంటైనర్ల రవాణా

భారతీయ రైల్వే 21.08.2026న ఒక కీలకమైన ఆపరేషనల్ మైలురాయిని సాధించింది. జేఎన్ పిటి ముంబై నుంచి వడోదర డివిజన్‌లోని వర్నామా వద్ద ఉన్న టెర్మినల్‌కు 360 ుజుఖం కంటైనర్లతో కూడిన తొలి డబుల్-స్టాక్ లాంగ్-హాల్ కంటైనర్ రైలును విజయవంతంగా నడిపింది. ఈ లాంగ్-హాల్ రైలు సుమారు 422 కి.మీ. దూరాన్ని ప్రయాణించింది. ఈ రైలు 21.08.2026న 19:00 గంటలకు జేఎన్ పిటి నుంచి బయలుదేరింది. ఈ లాంగ్-హాల్ రైలు రెండు డబుల్-స్టాక్ రేక్‌లతో రూపొందించబడింది:

**ముందువరుస రేక్:** జేఎన్ పిటి--వడోదర । లోడ్: 45o1 కంటైనర్లు । లోకో నం.: 60311 । బరువు: 1,817 టన్నులు
వెనుక వరుస రేక్: జేఎన్ పిటి--వడోదర । లోడ్: 45o1 కంటైనర్లు । **లోకో నం.:** 24690 । బరువు: 2,105 టన్నులు

ఈ రెండు రేక్‌లు కలిపి మొత్తం 360 టీఈయు ఎస్ కంటైనర్లను రవాణా చేశాయి. ఒకే లాంగ్-హాల్ రైలు ద్వారా భారీ పరిమాణంలో కంటైనరైజ్డ్ సరుకులను సమర్థవంతంగా రవాణా చేయగల భారతీయ రైల్వే సామర్థ్యాన్ని ఇది చాటిచెప్పింది. డబుల్- స్టాక్ లాంగ్-హాల్ కంటైనర్ రైళ్ల





ప్రయోజనాలు టెర్మినల్ రద్దీ తగ్గింపు: ఒకే రైలులో ఎక్కువ సంఖ్యలో కంటైనర్లను రవాణా చేయడం ద్వారా పోర్టులు, టెర్మినల్స్‌లో కంటైనర్లు నిలిచే సమయం తగ్గుతుంది. తద్వారా టెర్మినల్స్‌లో రద్దీ తగ్గడంతో పాటు కంటైనర్లను వేగంగా తరలించేందుకు వీలవుతుంది. రోలింగ్ స్టాక్ అవసరం తగ్గింపు: డబుల్-స్టాక్ విధానంలో ఒకే రైలు ద్వారా ఎక్కువ కంటైనర్లను రవాణా చేయవచ్చు. దీంతో సమాన పరిమాణంలో సరుకును రవాణా చేయడానికి అవసరమైన లోకోమోటి వ్‌లు, కంటైనర్ ఫ్లాట్ వ్యాగన్‌ల సంఖ్యను తగ్గించవచ్చు. రూట్ సామర్థ్యాన్ని మెరుగ్గా వినియోగించడం: ఒకే రైలులో ఎక్కువ కంటైనర్లను రవాణా చేయడం ద్వారా అదే పరిమాణంలో సరుకును తరలించేందుకు అవసరమైన రైళ్ల రాకపోకల సంఖ్య తగ్గుతుంది. దీంతో అందుబాటులో ఉన్న రైలు మార్గ సామర్థ్యాన్ని మరింత సమర్థవంతంగా వినియో గించుకోవచ్చు. **రవాణా సమయం తగ్గింపు:** లాంగ్-హాల్ కంటైనర్ రైళ్ల ద్వారా కంటైనర్లను వేగంగా తరలించి గమ్యస్థానాలకు చేరవేయవచ్చు. తద్వారా సరుకు రవాణాకు పట్టే మొత్తం సమయం తగ్గుతుంది. **అధిక సరుకు రవాణా సామర్థ్యం:** ఒకే రైలు ప్రయాణంలో అధిక సంఖ్యలో కంటైనర్లను రవాణా చేయడం ద్వారా జేఎన్ పిటి తో పాటు ఇతర సరుకు రవాణా టెర్మినల్స్ నుంచి కంటైనర్లను వేగంగా తరలించవచ్చు. అదే సమయంలో మొత్తం రవా ణా వ్యయాన్ని తగ్గించేందు కు ఇది దోహదపడుతుంది. హరిత, సుస్థిర సరుకు రవాణాకు ప్రోత్సాహం ఈ రైలు నిర్వహణ భారతీయ రైల్వేలు హరిత, సుస్థిర సరుకు రవాణాకు ఇస్తున్న ప్రాధాన్యతను కూడా ప్రతిబింబిస్తుంది. విద్యుత్ తో నడిచే ఈ రైలు ద్వారా డీజిల్ ఆధారిత రోడ్డు రవాణాపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చు. ఒక డబుల్- స్టాక్ లాంగ్-హాల్ కంటైనర్ రైలు, రోడ్డు మార్గం ద్వారా రవాణా చేయడానికి పెద్ద సంఖ్యలో ట్రక్కులు అవసర మయ్యేంత సరుకును ఒకేసారి తరలించగలదు. దీనివల్ల డీజిల్ వినియోగం, రహదారులపై రద్దీ, వాహనా ల నుంచి వెలువడే ఉద్గారా లు, అలాగే సరుకు రవాణా ద్వారా ఏర్పడే మొత్తం కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గుతాయి.

## కూటూరు పశువైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి...

-- గిరిజన సంఘం మండల అధ్యక్షులు తెల్లం తమ్మయ్య



**కూనవరం (కూటూరు):ఆగష్టు22( ప్రజా జ్యోతి )** కూటూరు పశువైద్యశాలలో ఖాళీగా ఉన్న పశు వైద్య డాక్టర్ పోస్టుతో పాటు జేఎల్‌ఓ, కాంపౌండర్ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది. గిరిజనుల పశువులకు అందాల్సిన పశువైద్య సేవల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని కోరింది.కూటూరు గ్రామంలో గిరిజన సంఘం జనరల్ బాడీ సమావేశం సోడే శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి గిరిజన సంఘం మండల అధ్యక్షులు తెల్లం తమ్మయ్య మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో పశువైద్య సేవలపై రాష్ట్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేస్తుందో కూటూరు పశు వైద్యశాలను చూస్తే అర్థమవుతుందని విమర్శించారు.ఇటీవల వచ్చిన వరదల కారణంగా పశువులు మురిగిపోయిన గడ్డి తినడంతో అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నాయని, కడుపు ఉబ్బడం వంటి సమస్యలతో పశువులు మృత్యువాత పడుతున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పశువైద్యాధికారి కనీసం పర్యవేక్షణ చేయకపోవడం బాధాకరమన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారని తెలిపారు.గత నాలుగు సంవత్సరాలుగా కూనవరంలో పనిచేస్తున్న ఇన్‌చార్జ్ డాక్టర్ కూటూరు పశువైద్యశాలలో ఒక్కరోజు కూడా విధులకు హాజరుకాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తమ్మయ్య తెలిపారు. జేఎల్‌ఓ, కాంపౌండర్ వంటి కింది స్థాయి సిబ్బంది కూడా లేకపోవడంతో కేవలం ఒక స్లీపర్ (అటెండర్)ను మాత్రమే నియమించి అధికారులు, ప్రభుత్వం చేతులు దులుపుకున్నారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కూటూరు పశువైద్యశాల డాక్టర్ ను, జేఎల్‌ఓ, కాంపౌండర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పశువులకు సకాలంలో వైద్యం అందేలా శాశ్వత సిబ్బందిని నియమించాలని కోరారుఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి బాబు బోరయ్య,పాయం.సీతారామయ్య మేకల నాగేశ్వరావు కన్నయ్య వినోద్ శేఖర్ కారం కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ లో టిడిపికి పూర్వ వైభవం తీసుకొస్తాం






**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బద్వేలు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ రెడ్డి, టిడిపి బద్వేలు నియోజకవర్గం పరిశీలకులు తుగ్గలి నాగేంద్ర గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్వేలు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు బద్వేలు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. బద్వేలు నియోజక వర్గం ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేదని, అయితే గత కొంతకాలంగా పార్టీ వరుసగా ఎన్నికల్లో ఓటములను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. అయినప్పటికీ నియోజకవర్గంలో పార్టీకి బలమైన నాయకత్వం, అంకితభావం తో పనిచేసే కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంతో కలిసి పనిచేసి పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి కృషి చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి వార్డులో పార్టీని పటిష్టం చేసి, రాబోయే రోజుల్లో బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు భూపేష్ రెడ్డి, టిడిపి బద్వేలు నియోజకవర్గం పరిశీలకులు తుగ్గలి నాగేంద్ర గార్లు మాట్లాడుతూ పార్టీ బలోపేతం, నాయకులు--కార్యకర్తల సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై దశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ



**గుంతకల్లు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ మరియు కళాశాల విద్యా డైరెక్టర్ డా. నారాయణ భరత్ గుప్తా ఆదేశాలతో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. ఎ. రవిశంకర్ శర్మ అధ్యక్ష తన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడు తూ కళాశాల నిర్వహిస్తున్న ఈ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఆయన అభినందిస్తూ, విద్యార్థులు స్వచ్ఛంద స్ఫూర్తితో, విరివి గా ఇలాంటి కార్యక్రమాలను పాల్గొంచుకోవాలని సూచిం చారు. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న వాతావరణ విపత్కర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రతి విద్యార్థి పచ్చదనాన్ని తమ ఊళ్ళలో మరియు కళాశాలలో అభివృద్ధి పరచుకోవాలని సూచించారు. కళాశాల స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కోఆర్డినేటర్ ఎన్ ఎ అల్తాఫ్, ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను విద్యార్థులు అధ్యాపకులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు డా. కే గోపి నాయక్, ఆంగ్ల అధ్యాపకులు డా. కే హనుమంత్ రెడ్డి , మీడియా కోఆర్డినేటర్ కె రాజశేఖర్, ఇతర అధ్యాపకులు, సూపర్ ఇంటెండెంట్, వెంకటేష్ బాబు మరియు అధ్యాపేకతల బృందం పాల్గొనడం జరిగింది.

# బద్వేల్‌లో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం





**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)** స్వర్ణ ఆంధ్ర – – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో “స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం” ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు, మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. అలాగే ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ఉండటం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి, పురపాలక సంఘం ప్రత్యేక అధికారి చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, మున్సిపల్ మేనేజర్ హరనాథ్, ఎఫ్ ఆర్ ఓ నయీమ్, శానిటేషన్ ఇన్‌ఛార్జ్ రమణయ్య, ఇతర శాఖల ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు, వార్డు సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిశుభ్రమైన బద్వేల్ కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను తడి, పొడి రకాలుగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు.

## చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరము





**గుంతకల్లు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** శ్రీ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 71 వ జన్మదిన వేడుకల్లో భాగంగా గుంతకల్లు పట్టణంలో అంగరంగ వైభవంగా మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా కో కన్వీనర్ పాండు కుమార్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమం గోపి బ్లడ్ బ్యాంక్ లో నిర్వహించ గా మెగా అభిమానులు శ్రేయోభిలాషులు స్వచ్ఛం దంగా వచ్చి చిరంజీవి 71 వ పుట్టినరోజు సందర్భంగా 50 మంది పైగా రక్తదానం చేయడం జరిగింది. రక్త దానం చేసిన మెగా అభి మానుల రక్త దాతలకు అభిమానులందరికీ ప్రత్యేక ధన్యావాదాలు తెలియజే శారు. అలాగే చిరంజీవి ప్రవేశపెట్టిన బ్లడ్ బ్యాంక్, ఐ సెంటర్, అభిమానులకు ఇన్సూరెన్స్. ఎంతో మంది కి వైద్యం ఆర్థికంగా ఆదుకున్న మెగాస్టార్. ఆయన స్ఫూర్తి తో రాబోయే రోజుల్లో ఇంకా ఇలాంటి అనేక సేవ కార్యక్ర మాలు, రక్తదాన శిబిరాలు పెద్ద ఎత్తున చేస్తాం అన్ని తెలియ జేశారు. మరొకసారి మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ చిరంజీవి ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ చిరునవ్వుతో నిండు నూరేళ్లు ఉండాలని ప్రార్థించారు.

# నందలూరు మండల అభివృద్ధికి శాశ్వత పరిష్కారమే ధ్యేయం

### జనసేన నాయకులు కొట్టే శ్రీహరి





**నందలూరు ఆగస్టు 22 ప్రజా జ్యోతి** చారిత్రక ఆధ్యాత్మిక క్షేత్రమైన నందలూరు మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారై, నిత్యం రహదారులపై మురికినీరు నిలిచిపోతుండడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ సౌమ్యనాథ స్వామి వెలసిన పుణ్యభూమిలో భక్తులు, ప్రజలు నిత్యం రోడ్లపై నిలిచిన మురికి నీటిలోనే నడవాల్సి రావడం స్థానిక నాయకుల చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు గతంలో లోకోషెడ్, ఆల్విన్ ఫ్యాక్టరీల ఉపసంహరణతో నందలూరు తీవ్రంగా నష్టపోయిందని, సరైన నాయకత్వం లేకపోవడం వల్లే ఈ ప్రాంతం అభివృద్ధికి దూరమైందని పేర్కొన్నారు. తాము ఇప్పటివరకు అనేక ప్రజా సమస్యలపై పోరాడి తాత్కాలిక ఉపశమనం కలిగించామని, అయితే మండలంలో అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా, నందలూరు అభివృద్ధి కోసం గల్ఫ్ జీవితాన్ని సైతం వదిలి ప్రజాసేవలోకి వచ్చానని తెలిపారు. మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు పంచాయతీ రాజ్ శాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్న తరుణంలో, స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారాలు సాధించేందుకు తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజల మద్దతు ఉంటే నందలూరును మోడల్ మండలంగా తీర్చిదిద్దడానికి నిరంతరం పోరాడతానని జనసేన నాయకులు కొట్టే శ్రీహరి స్పష్టం చేశారు.

## స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యమే కీలకం



**బాపట్ల ఆగస్టు 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**పట్టణ పరిశుభ్రత కేవలం పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యత కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే శాశ్వత ఫలితాలు సాధ్యమవుతాయని అధికారులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, పురపాలక సంఘ ప్రత్యేకాధికారి డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సూచనలతో 10వ వార్డు ప్యాడిసన్‌పేటలో శనివారం స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.మునిసిపల్ కమిషనర్ యం. హాసిని ఆధ్వర్యంలో వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టి రహదారులు, డ్రైనేజీలను శుభ్రం చేశారు. చెత్తను ఇష్టారీతిన వేయకుండా తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి సిబ్బందికి అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సచివాలయ ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనానికి ప్రాధాన్యమిచ్చారు.మేనేజర్ మూకిరి చంద్ర మోహన్ మాట్లాడుతూ స్వచ్ఛతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి ఆంద్రెయ ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చేవూరి కరుణ, సయ్యద్ నజీర్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పీలు, స్థానికులు పాల్గొన్నారు.

## ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 95 మందికి ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ.




**ఆలమూరు ఆగష్టు 22(ప్రజాజ్యోతి):**ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ ఏజిపి బూసి విద్యా ప్రసన్న ఆధ్వర్యంలో గతంలో చింతలూరులో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా వైద్యులచే కళ్ళజోళ్ళు సిఫార్సు చేయబడిన 95 మందికి శనివారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం రోగులకు ఉచితంగా సేవలు అందించడం గర్వించదగ్గ అంశమని పలువురు వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గన్ని సూర్యలక్ష్మి, నారాయణరావు, చింతలూరు వేంకటేశ్వర ఆయుర్వేద ఫార్మసీ అధినేత ద్విభాష్యం దీక్షితులు, వాడపల్లి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు సలాది నాగేశ్వరరావు, ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నల్లమిల్లి సురేష్ రెడ్డి, కాకినాడ సత్యం స్టడీ సర్కిల్ అధినేత బూసి విద్యాసాగర్, గన్ని వెంకట్రావు, చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వీరి అప్పారావు, వైట్ల శేషుబాబు, రాంబాబు, బలుసు శ్రీనివాస్, ముప్పిరి వెర్రియ్య, షేక్ అన్సారి తదితరులు పాల్గొన్నారు.

## నీరు నిల్వ వద్దు దోమలకు చోటు వద్దు!

### వైద్యాధికారి వినోదకుమార్ రామాపురం
### సబ్ యూనిట్ అధికారి జయరామయ్య



**రామాపురం ఆగస్టు 22 ప్రజా జ్యోతి** లక్కిరెడ్డిపల్లి పరిధిలో పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామాపురంలో సూర్య నారాయణపురం సచివాలయంలో సుగాలి బిడికిలో జనరల్ స్ప్రే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ స్ప్రేయింగ్ కార్యక్రమంలో వైద్యాధికారి హెల్త్ సూపర్వైజర్ ఎం ఎల్ హెచ్ పి శ్రీలక్ష్మి ఆరోగ్య కార్యకర్త రెడ్డికల పాల్గొన్నారు. సబ్ యూనిట్ అధికారి జయరామయ్య ఆధ్వర్యంలో సిబ్బంది. ఇంటింటా ఫీవర్ సర్వే మరియు లార్వా సర్వేచేపట్టారు. ఈ సందర్భంగా ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వా ఉన్న ప్రాంతాల్లో అబేట్ ద్రావణాన్ని పిచికారీ చేశారు. గ్రామ వీధుల్లో వెలసి ఉన్న పాత రోళ్లు తొలగించాలి.ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి జయరామయ్య మాట్లాడుతూ.. ప్రజలు తమ నివాసాల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిల్వ ఉన్న నీటిలోనే దోమల లార్వా వృద్ధి చెందుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం రోజున 'డ్రై డే'గా పాటించి పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా నీటి తొట్టెలు, ఎయిర్ కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ వ్యర్థాలలో నీరు చేరకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.దోమల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుబ్బయ్య ఎం ఎల్ హెచ్ పి శ్రీలక్ష్మి ఆరోగ్య కార్యకర్త రెడ్డికల ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమమే ధ్యేయం

### పిఠాపురం వసతి గృహాల్లో ఓదూరి కిషోర్ ప్రత్యక్ష పరిశీలన



**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)** పిఠాపురం నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్తు, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పిఠాపురం ఎమ్మెల్యే, జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్ శుక్రవారం పిఠాపురం లోని సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహాన్ని సందర్శించి ప్రత్యక్ష పరిశీలన చేశారు.వసతి గృహాలకు వెళ్లిన ఓదూరి కిషోర్ విద్యార్థులతో ఎంతో ఆత్మీయంగా ముచ్చటించారు. వసతి గృహాల్లో వారికి అందుతున్న వసతులు, భోజన నాణ్యత, తాగునీటి సరఫరాపై నేరుగా అడిగి తెలుసుకున్నారు. మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా విద్యార్థుల అవసరాలు, వారు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను స్వయంగా నోట్ చేసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించేలా తక్షణ చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఓదూరి కిషోర్ మాట్లాడుతూ.. యువత, విద్యార్థుల సంక్షేమం, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ నిరంతరం ఆలోచిస్తున్నారని కొనియాడారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, వారికి అండగా నిలవడమే పవన్ కళ్యాణ్ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు.వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన వసతి సౌకర్యాలు అందేలా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, పిఠాపురం నియోజకవర్గాన్ని విద్యా రంగంలో ఆదర్శంగా నిలిపేందుకు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తామని కిషోర్ ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ దిశానిర్దేశంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, సమస్యల గుర్తింపునకు చొరవ చూపిన ఓదూరి కిషోర్ పై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పల్లెల్లో పోలీసుల రాత్రి బస

### పల్లెనిద్ర తో సమస్యలపై ఆరా
### పాత నేరస్థులపై నిఘా



**బాపట్ల ఆగస్టు 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిస్థితిని తెలుసుకునేందుకు బాపట్ల జిల్లా పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాలతో శుక్రవారం రాత్రి ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు తమ పరిధిలోని గ్రామాల్లో పర్యటించి రాత్రి బస చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై స్థానిక సమస్యలు, వివాదాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై వివరాలు సేకరించారు. పాత నేరస్థులు, చెడు నడత కలిగిన వ్యక్తుల ఇళ్లను తనిఖీ చేసి వారి కదలికలను పరిశీలించారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించారు. పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిఘా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని శిరోరక్ష, ప్రాణరక్షణ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పద కదలికలు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు కోరారు. అత్యవసర సమాచారం కోసం 112కు, కమాండ్ కంట్రోల్ నంబర్ 8333813228కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడమే పల్లెనిద్ర ప్రధాన ఉద్దేశమని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు.

## ఆలమూరు శ్రీ జనార్దన స్వామి వారి ఆలయానికి పోటెత్తిన భక్తజనం.



**ఆలమూరు ఆగష్టు 22(ప్రజాజ్యోతి):** శ్రావణ మాస రెండవ శనివారం, దశమి సందర్భంగా ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్దన స్వామి వారి ఆలయానికి భక్త జనం పోటెత్తారు. నాలుగు శనివారాలు, నాలుగు ప్రదక్షిణల భక్తులతో పాటు, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఒక మహిళా భక్తురాలు అంగప్రదక్షిణల తో భక్తితో స్వామివారిని వేడుకోగా, మరొక మహిళా భక్తురాలు జోలె పట్టి స్వామి వారి పట్ల తనకున్న భక్తిని చాటుకున్నారు. స్వామివారికి చేసిన విశేషాలంకరణ భక్తులందరినీ ఆకట్టుకుంది. ఆవునెయ్యి దీపాల మధ్య స్వామివారి దర్శనంతో భక్తులు పులకించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు ఖండవిల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవానాచార్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

## అనారోగ్య బాధితునికి కారుణ్య ట్రస్ట్ 25 వేల రూపాయలు ఆర్థిక సాయం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 22.** అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తికి యలమంచిలి మండలం గుంపర్రు లోని కారుణ్య ట్రస్ట్ అధినేత దొంగ నాగేశ్వరరావు బాసటగా నిలిచారు యలమంచిలి మండలం మట్ట వాని చెరువు గ్రామానికి చెందిన మామిడి శెట్టి సత్యనారాయణ అనారోగ్యం తో పాలకొల్లులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని వైద్య ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గ్రామస్తులు కొందరు కారుణ్య ట్రస్ట్ అధినేత తుంగ నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన తుంగ నాగేశ్వరరావు మానవతా దృక్పథంతో కారుణ్య ట్రస్ట్ నుండి సత్యనా రాయణ వైద్య చికిత్స ఖర్చులకు ఇరవై అయిదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తుంగ నాగేశ్వరరావు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు అండగా నిలవడమే లక్ష్యంగా కారుణ్య ట్రస్ట్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. సత్యనారాయణకు ఆర్థిక సహాయం అందించిన తుంగ నాగేశ్వరరావుకు సత్యనారాయణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల త్రిమూర్తులు, గుబ్బల సత్యనారాయణ, గుబ్బల త్రిమూర్తులు, బండి సత్యనారాయణ, బండి నాగేశ్వరరావుతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పి.నాగిరెడ్డి పల్లి గ్రామంలో త్రాగునీటి కష్టాలను తీర్చాలని ఎంపీడీవో కి వినతి



**ఆగస్టు 22 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-**కుడేరు మండలం ఇప్పేరు పంచాయతీ, పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి లో,గత 45 రోజుల నుండి తీవ్ర త్రాగునీటి ఎద్దడి ఏర్పడింది. మొత్తం గ్రామంలో ఐదు బోర్లు ఉండగా మూడు బోర్లలో మాత్రమే అరకొరగా నీళ్లు వచ్చే పరిస్థితి ఉన్నది. అయితే ఈ నీరు కూడా దిగువ ప్రాంతంలో ఉన్న ఇళ్లకు మాత్రమే చేరుతాయి. ఎగువ భాగంలో ఉన్న ఇళ్లకు ఒక చుక్క నీరు కూడా రాదు. ఈ పరిస్థితుల్లో ప్రజలు పొలాలు లోకు, వెళ్లి ,నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉంది.యుద్ధ ప్రాతిపదికన రెండు బోర్ల లోని మోటర్లను రిపేర్ చేస్తే, కొన్ని కుటుంబాలకు నీటి అవసరం కొంత వరకు తీర్చే అవకాశం ఉంటుంది అని కుడేరు మండలం ఎంపీడీవో గారికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ధనుంజయ,మురళీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణపై అవగాహన 1000 కరపత్రాల పంపిణీ

### సామాజిక కార్యకర్త మేకల కృష్ణ..



**శంఖవరం: ఆగస్టు 22, (ప్రజా జ్యోతి న్యూస్)** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా శంఖవరం గ్రామంలో ఓటర్లను జాగృతం చేసేందుకు శనివారం 1000 కరపత్రాలను ఇంటింటికి, కూడళ్లలో, మార్కెట్ మరియు జనసంచార ప్రాంతాలలో పంపిణీ చేశానని మేకల కృష్ణ తెలిపారు. ఈ నెల 22, 23 మరియు 29, 30 తేదీలలో మొత్తం 4 రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ సందర్భంగా శంఖవరం గ్రామంలోని పాత పోలింగ్ బూత్ నెంబర్లు 142, 143, 144, 145, 146, 147, 148, 149 లకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉండి ఓటర్లకు సహాయం అందిస్తారని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా, అస్డిడి జాబితా, ఫారం ఆరు కొత్త ఓటర్ల నమోదుకు, ఫారం ఏడు మరణం, వలస వెళ్లిన వారి తొలగింపుకు, ఫారం ఎనిమిది చిరునామా, పేరు తప్పుల సవరణకు అందుబాటులో ఉంటాయని, ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటును పరిశీలించుకుని అభ్యంతరాలు, వాదనలను బూత్ స్థాయి అధికారులకు సమర్పించాలని మేకల కృష్ణ విజ్ఞప్తి చేశారు,

## అర్జీపై తహసీల్దార్ విచారణ



**బాపట్ల ఆగస్టు 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పీజీఆర్ఎస్ లో అందిన అర్జీపై బాపట్ల తహసీల్దార్ షలీమ స్పందించారు. మర్రిపూడి గ్రామానికి చెందిన వేగిరాజు పార్వతి తన తల్లిదండ్రుల మరణానంతరం పెన్షన్ కోసం డిపెండెంట్ సర్టిఫికెట్ కోరుతూ అర్జీ చేయగా, తహసీల్దార్ స్వయంగా గ్రామానికి వెళ్లి విచారణ నిర్వహించారు.అర్జీదారు ఇంటి వద్ద కుటుంబ వివరాలు, సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు సర్టిఫికెట్ జారీకి అవసరమైన ప్రక్రియను పూర్తి చేసి మంగళవారం నాటికి అందజేస్తామని తహసీల్దార్ తెలిపారు. విచారణలో ఆర్ఐ మణికంఠ, వీఆర్ఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పలుచోట్ల వివాహాలకు హాజరైన కాటసాని ఓబుల్ రెడ్డి



**నంద్యాల బనగానపల్లె:ఆగస్టు=22** ప్రజాజ్యోతి బనగానపల్లె నియోజకవర్గంలో పలు వివాహ, ముహూర్త కార్యక్రమాలకు హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గోన్నారు

## చిన్నహ్యాటలో భూ రీ-సర్వేపై గ్రామసభ

**భూముల హద్దులు, సర్వే నంబర్లు, ఖాతా వివరాలు సరిచూసుకోవాలని అధికారుల సూచన**




**హోళగుంద, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి న్యూస్):-** హోళగుంద మండల పరిధిలోని చిన్నహ్యాట గ్రామంలో భూ రీ-సర్వే ప్రక్రియపై రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. రీ-సర్వే ద్వారా భూ రికార్డులను మరింత కచ్చితంగా రూపొందించడంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా చూడవచ్చని అధికారులు గ్రామస్థులకు వివరించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ లక్ష్మీరాజు, రీ-సర్వే డీటీ ముకుందరావు, విలేజ్ సర్వేయర్ నాగరాజు తదితరులు పాల్గొని రైతులకు రీ-సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించారు. తహసిల్దార్ లక్ష్మీరాజు, రీ-సర్వే డీటీ ముకుందరావు మాట్లాడుతూ భూ రీ-సర్వే రైతులకు ఎంతో ఉపయోగకరమైన ప్రక్రియ అని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భూముల హద్దులు, సర్వే నంబర్లు, ఖాతా వివరాలు, విస్తీర్ణం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. భూ రికార్డుల్లో ఏవైనా తప్పులు లేదా వివరాల్లో వ్యత్యాసాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి సరిచేసుకోవాలని చెప్పారు. తద్వారా భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలు, వివాదాలు తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవచ్చని వివరించారు. అలాగే రీ-సర్వేలో భూముల కొలతలు ఎలా తీసుకుంటారు, వివరాలను ఏ విధంగా నమోదు చేస్తారు, రికార్డులను ఎలా పరిశీలించు కోవాలి వంటి అంశాలను అధికారులు గ్రామస్థులకు వివరించారు. ప్రతి రైతు గ్రామసభలకు హాజరై తమ భూములకు సంబంధించిన వివరాలను స్పష్టంగా తెలుసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న రీ-సర్వే సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో వీఆర్ఏలు, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులను పరామర్శించిన కాటసాని ఓబుల్ రెడ్డి



**నంద్యాల బనగానపల్లె:ఆగస్టు=22** ప్రజాజ్యోతి బనగానపల్లె మండలం చెరువుపల్లె గ్రామానికి చెందిన మైనారిటీ వైఎస్సార్సీపీ కార్యకర్త రఫీ కుమారుడు అఫ్రోజ్ బైక్ ప్రమాదానికి గురి అయి చికిత్సపొంది డిశ్చార్జి కావడం,అలాగే ఇటీవలే ఇదే గ్రామానికి చెందిన పెద్ద అబ్బాస్ కుమారుడు ట్రాక్టర్ ప్రమాదం లో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి

# పిఠాపురం రాజకీయాల్లో పవన్ సేనాని ఓదూరి కిషోర్ దూకుడు!

### సామాన్య కార్యకర్త నుంచి పవన్ నమ్మకమైన సేనాని వరకు.. కిషోర్ ప్రస్థానం

### విద్యార్థుల నుంచి ప్రజారోగ్యం వరకు.. సేవే లక్ష్యంగా ముందుకు

### పార్టీ శ్రేణుల్లో సమన్వయం.. పిఠాపురం అభివృద్ధికి రాత్రింబవళ్లు శ్రమ







**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి** పిఠాపురం రాజకీయ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం లిఖిస్తూ, జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నమ్మకమైన సేనానిగా దూసుకుపోతున్నారు ఓదూరి కిషోర్. అయితే పిఠాపురం నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు ఏర్పాటు చేసిన అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫైవ్ మాన్ కమిటీ లో కీలక సభ్యుడిగా ఉన్న ఓదూరి కిషోర్, తన సేవా దృక్పథంతో పార్టీలో ఒక ప్రత్యేకమైన చరిత్రను సృష్టిస్తున్నారు.ఒక సామాన్య కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి, ఈరోజు పిఠాపురం అభివృద్ధిలో భాగస్వామి కావడం వెనుక ఆయన నిరంతర శ్రమ, అంకితభావం దాగి ఉన్నాయి. పిఠాపురం నియోజకవర్గం కేవలం ఒక నియోజకవర్గం కాదు.. అది స్వయంగా పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్డ. అలాంటి ప్రతిష్టాత్మక స్థానంలో పార్టీ వ్యవహారాలను నడిపించడానికి, ప్రజా సమస్యలను నేరుగా అధినేత దృష్టికి తీసుకెళ్లడానికి పవన్ కళ్యాణ్ ఒక పటిష్టమైన ఫైవ్ మాన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో అత్యంత క్రియాశీలక సభ్యుడిగా ఓదూరి కిషోర్ వ్యవహరిస్తున్నారు.

**నమ్మకానికి నిలువుటద్దం**

ఎన్నికల సమయంలో పవన్ కళ్యాణ్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులలో కిషోర్ ఒకరు.నాయకుడి ఆలోచనలను ప్రతి పల్లెకూ చేరవేయడమే లక్ష్యంగా ఆయన పని చేస్తున్నారు.క్షేత్రస్థాయిలో ఉండే చిన్న కార్యకర్తకు సైతం ఏ కష్టం వచ్చినా ముందుండే వ్యక్తిగా పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.పార్టీ పదవులు అంటే కేవలం అధికారం చలాయించడం కాదు, ప్రజలకు సేవ చేయడం అని ఓదూరి కిషోర్ నిరూపిస్తున్నారు. ఇటీవల పిఠాపురం బైపాస్ రోడ్డులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థుల కోసం శ్రీ సంస్థానం మహారాజా వారి ఆధ్వర్యంలో ఉచిత భోజన సౌకర్య కార్యక్రమాన్ని ప్రారంభించి తన ఉదారతను చాటుకున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పట్టణ ఇంచార్జ్ డా. చిక్కాల వరలక్ష్మితో కలిసి కిషోర్ ఈ వినూత్న కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. విద్యార్థుల ఆకలి తీరుస్తూ, వారి ఉన్నత చదువులకు పరోక్షంగా తోడ్పడుతూ నియోజకవర్గ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు.పిఠాపురంలో ఎలాంటి ప్రజా సమస్య ఉన్నా, అవినీతి జరిగినా ఊరుకునేది లేదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఫైవ్ మాన్ కమిటీ సభ్యుడిగా ఓదూరి కిషోర్ నియోజకవర్గంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

**ప్రజారోగ్యంపై ఓదూరి కిషోర్ ప్రత్యేక దృష్టి**

పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గురువారం ఫైవ్ మాన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్ రాత్రివేళ పలు ప్రభుత్వ పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా? అత్యవసర మందులు ఉన్నాయా? అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. ప్రజలకు 24 గంటలూ వైద్యం అందాలనే లక్ష్యంతో ఓదూరి కిషోర్ చేస్తున్న క్షేత్రస్థాయి పర్యవేక్షణకు ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.కూటమి ప్రభుత్వంలో జనసేన మరియు తెలుగుదేశం పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం కుదురుస్తూ, నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా మార్చేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. సమర్థత, క్రమశిక్షణ, సేవా గుణం కలగలిసిన ఓదూరి కిషోర్ లాంటి నాయకులు ఉండటం పిఠాపురం జనసేన పార్టీకి లభించిన ఒక పెద్ద బలం. అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నడుస్తూ, ప్రజాసేవ లో సరికొత్త చరిత్ర లిఖిస్తున్న కిషోర్ ప్రస్థానం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# గ్రామాల్లో బెల్ట్ షాపులను రద్దు చేయాలి


### ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య బనగానపల్లె మండల సమితి డిమాండ్



**బనగానపల్లె:ఆగస్టు=22** ప్రజాజ్వోతి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితిలో భాగంగా శనివారం బనగానపల్లె తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం డిప్యూటీ తాసిల్దార్ గారికి 10డిమాండ్లతో వినతి పత్రం ఇవ్వడం జరిగింది మహిళల సమస్యలను పరిష్కరించి, క్రింది న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం. ఇవ్వడం జరిగింది ఈసందర్భంగా అధ్యక్ష కార్యదర్సులు ఎల్లేశ్వరమ్మా స్వరూప మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, పేదలు, కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. మహిళల భద్రత, ఉపాధి, విద్య, వైద్యం మరియు సామాజిక భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య -- బనగానపల్లె మండల సమితి తరఫున క్రింది డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతున్నాము.ప్రజలకు సంబంధించిన సంక్షేమ పథకాలను పారదర్శకంగా, న్యాయంగా అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని మహిళలు, పేదలు మరియు నిరుపేద కుటుంబాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటిని తక్షణమే పరిష్కరించాలని ఇళ్లు, కుటుంబాలను గుల్ల చేస్తున్న, వేలాది కుటుంబాల సర్వనాశనానికి కారణమవుతున్న మద్యాన్ని సంపూర్ణంగా నియంత్రించాలి. అక్రమ మద్యం విక్రయాలను అరికట్టి మహిళలు, కుటుంబాలను కాపాడాలని ఆడపిల్లలందరికీ కేజీ నుంచి పీజీ వరకు పూర్తి ఉచిత, నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందించాలి. పేద కుటుంబాల బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని. ప్రతి మహిళకు ఉచిత వైద్యం, పౌష్టికాహారం మరియు పూర్తి స్థాయి ఆరోగ్య భద్రత కల్పించాలి. మహిళలు, బాలికలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా నెరవేర్చాలని భవన నిర్మాణం, గృహ కార్మికులు, పారిశుధ్యం తదితర అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు కనీస వేతనం మరియు ఉద్యోగ భద్రత కల్పించాలి. వారికి సామాజిక భద్రతా ప్రయోజనాలు కూడా అందించాలని సముద్ర తీర ప్రాంతాల్లో విష సంస్కృతి, మద్యం సంస్కృతి పెరిగేలా మద్యం షాపులు ఏర్పాటు చేసే ఆలోచనలను ప్రభుత్వం విరమించుకోవాలి. సమాజంలో మహిళల భద్రతకు, రక్షణకు భంగం కలిగించే 'బీచ్ షాక్' సంస్కృతిని ప్రభుత్వం ప్రోత్సహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పై డిమాండ్లు ప్రజల, ముఖ్యంగా మహిళలు మరియు పేదల న్యాయమైన హక్కులకు సంబంధించినవి. కాబట్టి ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు ఈ డిమాండ్లపై సానుకూలంగా స్పందించి తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో నర్సమ్మ అపర్ణ కవిత కాశమ్మ చంద్రకళ జ్యోష్ణ మరియమ్మ సుబ్బమ్మ రంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం కలెక్టర్

**బాపట్ల ఆగస్టు 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే ఆరోగ్యకర సమాజం నిర్మాణమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు.చుండూరు మండలం యడ్లపల్లిలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.మసీదు సెంటర్ నుంచి పాఠశాల వరకు విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, అధికారులు, గ్రామస్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, మొక్కలు నాటడం, నీటిని పొదుపు చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణలో కలెక్టర్ కొబ్బరి మొక్క నాటారు. విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఆరోగ్యకరమైన పాఠశాలలు,ఆరోగ్యకరమైన ఆంధ్ర అంశంతో కార్యక్రమాలు చేపట్టామ న్నారు. ప్లాస్టిక్‌ను అవసరమైన మేరకే వినియోగించాలని, నీటిని వృథా చేయకుండా భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. యడ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణ, స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలను కలెక్టర్ అభినందించారు. జిల్లాలోని ప్రతి పాఠశాల ఆదర్శంగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో 60 కొబ్బరి మొక్కలు నాటారు. అనంతరం డీఆర్‌డీఏ,వెలుగు ఆధ్వర్యంలోని ప్రతిభ గ్రామ సమైక్య సంఘం ఏర్పాటు చేసిన తినుబండారాల ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న పూర్వ విద్యార్థులు, దాతలను సత్కరించారు. కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థిని జి. నిహాస్విని అభినందించారు.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ



అధికారి కే. ప్రభాకర్, డీఎంహెచ్ఓ విజయమ్మ, డీఆర్‌డీఏ పీడీ సింగయ్య, ఉద్యానవన శాఖ అధికారి ఖలీల్, ముఖ్య ప్రణాళిక అధికారి షాలెం రాజు, రేపల్లె ఆర్డీఓ శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు సిద్ధమా?




**కుక్కునూరు,ప్రజా జ్యోతి,ఆగస్ట్ 22 :** పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పై తెలుగుదేశం మండల నాయకులు చేసిన విమర్శలను కుక్కునూరు వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్ అద్వర్యం లో ఖండించారు. టీడీపీ నాయకులకు ఒక బహిరంగ సవాల్ చేశారు.తమపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పకుండా,ఎదుటివారిపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు.గిరిజనులు స్వయంగా తమ సమస్యలను,ఆరోపణలను బహిరంగంగా చెబుతుంటే వాటిపై సమాధానం చెప్పకుండా ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ముందుగా ఆ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి నిజా నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.మేము భూములు ఇచ్చే రైతులకు వ్యతిరేకం కాదని,భూములు మీద జరిగే అవినీతికి మాత్రమే మేము వ్యతిరేకమని అన్నారు.నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి తెల్లం బాలరాజు ఆధారాలు లేకుండా బురదజల్లే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఆరోపణలు చేస్తే వాటికి ఆధారాలు చూపాలని, లేకపోతే ప్రజల ముందు నిజాలు చెప్పడానికి సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు.

**బహిరంగ చర్చకు వస్తాం**

మీ ఎమ్మెల్యేను తీసుకుని బుట్టాయిగూడెంకు రావాలని,మా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తీసుకుని మేము కూడా వస్తాం. స్థలం,సమయం మీరే నిర్ణయించండి. బహిరంగ చర్చకు మేము పూర్తిగా సిద్ధమని తాండ్ర రాజేష్ ప్రకటించారు. 2024 ఎన్నికల సమయంలో మీ ఎమ్మెల్యే ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించిన ఆస్తులు ఎంత? ఇప్పుడు ఆస్తులు ఎంత? ఆస్తులు పెరిగి ఉంటే వాటికి సంబంధించిన చట్టబద్ధమైన వివరాలు, ఆధారాలు ఏమిటి? ప్రజల ముందు చర్చించడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కుచర్లపాటి నర్సింహారాజు, జడ్పీటీసీ కుంజా నాగేశ్వరరావు,వైస్ ఎంపీపీ. 2 గాడిద రామచంద్రం,రావు వినోద్, మల్లేలా చంటి నాయుడు, రాయి సత్యనారాయణ, భట్టు వీరబాబు,తదితరులు పాల్గొన్నారు..

# మురళీధరరావు శతజయంతి వేడుకల్లో కోన రఘుపతి

## న్యాయ, సామాజిక, సాహిత్య రంగాల్లో ఆయన సేవలు చిరస్మరణీయమని వెల్లడి



**బాపట్ల ఆగస్టు 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నిబ్బనుపూడి లక్ష్మణ మురళీధరరావు జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు. శనివారం బాపట్ల పట్టణంలోని కోన భవన్‌లో నిర్వహించిన మురళీధర రావు శతజయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ న్యాయవాదిగా మాత్రమే కాకుండా ప్రజాసేవ, సాహిత్యం, కళారంగాల్లో మురళీధరరావు తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.ప్రజల సమస్యలపై స్పందించడం, పేదలు, బాధితులకు అండగా నిలవడం, వృత్తి విలువలను కాపాడటం వంటి లక్షణాలు ఆయనను ప్రత్యేక వ్యక్తిగా నిలిపాయని కోన రఘుపతి తెలిపారు. బాపట్లకు చెందిన ప్రముఖుల సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు, రిటైర్డ్ లెక్చరర్ జి.శాంతారాం మాట్లాడుతూ మురళీధరరావు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కట్టుబడి పనిచేశారని గుర్తుచేశారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచిన ఆయన మానవతా దృక్పథాన్ని కొనియాడారు.బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్న కోట సత్యప్రసాద్ మాట్లాడుతూ న్యాయవాద రంగంలో ఉన్నత ప్రమాణాలను పాటించిన మురళీ ధరరావు సీనియర్లకు గౌరవం, జూనియర్లకు ప్రోత్సాహం అందించిన వ్యక్తిగా గుర్తుండి పోయారని అన్నారు.ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు శాంతకుమార్ మాట్లాడుతూ నిబద్ధత, క్రమశిక్షణ, నైతిక విలువలను పాటించిన ఆయన ప్రస్థానం యువ న్యాయవాదులకు మార్గదర్శకమన్నారు. న్యాయవాద వృత్తితో పాటు సాహిత్యం, రంగస్థల కళలపై ఆయనకున్న ఆసక్తిని ప్రస్తావించారు.ముందుగా కోన రఘుపతి, మన్నే శ్రీనివాసరావు, పువ్వాడ ఏకమేశ్వర రావు, కుటుంబ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మురళీధరరావు చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు లక్ష్మీనరసింహారావు, శ్రీహరి ప్రకాష్, సాయికృష్ణ, అజయ్‌కుమార్, న్యాయవాదులు, సాహితీవేత్తలు, కళాకారులు, సీనియర్ సిటిజన్లు, మిత్రులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారి జన్మదిన వేడుకలు

### మెగాస్టార్ చిరంజీవి గారి సేవ కార్యక్రమాలే అందరికీ స్ఫూర్తి : పసుల నరేంద్ర యాదవ్



**నంద్యాల ఆళ్లగడ్డ:ఆగస్టు=22 ప్రజాజ్యోతి** ఆళ్ళగడ్డ తన అద్భుతమైన నటనతో తెలుగు సినీ ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన, కేంద్ర మాజీ మంత్రి, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారి జన్మదిన వేడుకలను ఆళ్ళగడ్డ నియోజకవర్గ మెగా యూత్ ఫోర్స్ అధ్యక్షులు పసుల నరేంద్ర యాదవ్ గారి ఆధ్వర్యంలోగత రెండు రోజుల నుండి మొక్కలు నాటే కార్యక్రమం, గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ, ఈరోజు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయించి, స్ఫూర్తి మదర్ హోమ్ అనాథ ఆశ్రమంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారి సమక్షంలోనే కేక్ కట్ చేసి చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆళ్లగడ్డ నియోజకవర్గం మెగా అభిమానులు, ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా మైలేరి మల్లయ్య గారు పాల్గొన్నారు.అనంతరం మెగా అభిమానులు మీడియాతో మాట్లాడుతూ 1978లో తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టి అంచెలంచెలుగా ఎదిగి ఎనలేని కీర్తి ప్రతిష్టలను, ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుని మెగాస్టార్ గా నిలిచారనీ. రక్తనిధి, నేత్ర నిధి ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకుని సమాజం పట్ల తన బాధ్యతను నెరవేరుస్తున్నారనీ. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, సినీ ప్రేక్షకులను మరింతగా అలరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ మెగా యూత్ ఫోర్స్ అధ్యక్షునిగా పశువుల నరేంద్ర యాదవ్‌ను నియమించినందుకు చిరంజీవి గారికి ధన్యవాదాలు తెలియజేసిన మైలేరి మల్లయ్య.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెగా అభిమానులు షేక్ జమాల్ బాషా, వేముల కోటి, రాచంశెట్టి చిన్న పెద్దయ్య, తులసి, కేశవ, గుర్రప్ప, దేవా ఆంజనేయులు, కొండపేట వీరయ్య, వెంకటసుబ్బయ్య, మెగా చైతన్య, కోరే వేణుగోపాల్, వెంకటరాముడు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర విలేఖరి గోవిందపై దాడిని ఖండిస్తున్నాం!..

### ఏ.పి.యు.డబ్ల్యూ.జె,జిల్లా ఉపాధ్యక్షులు మసకపల్లి సత్తిబాబు!..



**వి.ఆర్.పురం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ప్రజాసమస్యలు వెలుగులోకి తెచ్చి,అక్రమ కార్యకలాపాలను ప్రశ్నిస్తున్న విశాలాంధ్ర విలేఖరిపైదాడిచేయడం హేమమైన చర్యని ఈలాంటి వ్యక్తుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, పోలవరం జిల్లా ఎ.పి.యు. డబ్ల్యూ.జె, ఉపాధ్యక్షులు మసకపల్లి సత్తిబాబు, సూచించారు.శనివారం పాత్రికేయులు బృందం స్థానిక వరరామ చంద్రాపురం, ఎస్సై ఎస్.డి సాధిక్, సమస్యలతో కూడిన వినతిపత్రం (రిపోర్ట్) అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయ నగరం జిల్లా పూసపాటివేగ, మండలానికి చెందిన "విశాలాంధ్ర" విలేఖరి పందిరిపల్లి గోవింద్, పై రియల్ ఎస్టేట్ మాఫియాకు చెందిన వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటనను, వి.ఆర్.పురం, ఏ.పీ.యూడబ్ల్యూ. జె,పాత్రికేయుల బృందం తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విలేఖరిగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు రావడంతో పాటు,అక్రమ కార్యకలాపాలనుప్రశ్నిస్తున్న గోవిందపైదాడి చేయడం పాత్రికేయుల స్వేచ్ఛకు, భద్రతకు, విఘాతం కలిగించే చర్యగా భావిస్తున్నామని, ఆయన అన్నారు.ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి,దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి, వారిపైచట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై ఇటు వంటి దాడులు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాగేంద్రబాబు (ప్రజాజ్యోతి), రమేష్ (సాక్షి), సుందరం (ఆంధ్రప్రభ) కృపారావు (ఈమాట), విజయరాజు (ఆంధ్రా సింహం) తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా నిర్వహించడం స్థానిక యువత కు, నిరుద్యోగులకు వరం

### పాణ్యం యంఎల్ ఏ గౌరు చరితమ్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శిరి గారికి కృతజ్ఞతలు బి.శ్రీరాములు అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులు ఫోరమ్(ఎపి ఎన్ ఎఫ్)



**నంద్యాల పాణ్యం:ఆగస్టు=22 ప్రజాజ్యోతి** స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు, నిరుద్యోగులకు కర్నూలు లో జాబ్ మేళా నిర్వహించడం నిరుద్యోగ యువతీ యువకులకు వరం అని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఫోరమ్ (ఎపియన్ యఫ్)అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ యువనాయకులు బి .శ్రీరాములు అన్నారు స్థానిక యువకుల కోరిక మేరకు పరిశ్రమల యాజమాన్యం వారితో మాట్లాడి జాబ్ మేళా నిర్వహణకు కృషి చేసిన పాణ్యం యంఎల్ ఎ గౌరు చరితమ్మ గారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శిరి గారికి నిరుద్యోగుల తరుపన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బి.శ్రీరాములు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో స్థానిక యువతను గుర్తించకుండా పరిశ్రమల్లో ఉద్యోగాలను అంగడి లో సరుకలు అమ్మేలాగా ఉద్యోగాలు అమ్ముకొని స్థానిక యువతకు అన్యాయం చేశారు అన్నారు.కూటమి ప్రభుత్వంలో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగాలు ఎలాంటి సిఫారసులు లేకుండా అర్హత మరియు మెరిట్ ఉన్న వారికే ఇస్తారని అన్నారు. ప్రతి నెల 4వ శనివారం నాడు జాబ్ ఉంటుంది అని కలెక్టర్ హామీ ఇచ్చారు దీనిని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని శ్రీరాములు తెలిపారు

## కడపజిల్లా స్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు చెన్నూరు ఏపీ సి ఎస్ కు ఉత్తమ అవార్డు

**ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న చెన్నూరు ఏపీ సి ఎస్ చైర్మన్ ముళ్ల శ్రీనివాసులు రెడ్డి డైరెక్టర్లు నీలం గోవింద్ రెడ్డి భరత్**



**చెన్నూరు, ఆగస్టు, 22,** చెన్నూరు ఏపీ సి ఎస్ ( ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) కడప జిల్లా స్థాయిలో డిసిసి బి కు అనుబంధం గా ఉంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు రుణాలు అందివ్వడంలోనూ చక్కటి ప్రతిభ కనపరచడంలోను జిల్లా స్థాయి అవార్డు చెన్నూరు ఏపీ సి ఎస్ కు దక్కింది, శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చెన్నూరు ఏపీ సి ఎస్ చైర్మన్ ముల్లా శ్రీనివాసరెడ్డి డైరెక్టర్లు గోవింద్ రెడ్డి భరత్ లకు ప్రశంసా పత్రం మెమెండో అందించారు, వీరితోపాటు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గంగిరెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు, జిల్లాస్థాయిలో చెన్నూరు ఏపీ సి ఎస్ ఎంపిక కావడం రైతుల దగ్గర నుంచి లభిస్తున్న స్పందనకు నిదర్శనం అన్నారు, చెన్నూరు ఏపీ సి ఎస్ చైర్మన్ ముళ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ బ్యాంకు 63వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఏపీ సి ఎస్ లకు అవార్డుల ప్రదానం చేశారని తెలిపారు,ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు 2026 ఆగస్టు 4వ తేదీన విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య కన్వెన్షన్ సెంటర్, గవర్నర్‌పేటలో నిర్వహించారని చెప్పారు. చెన్నూరు ఏపీ సి ఎస్ కు ప్రశంసా పత్రం మేమెండో రావడం సంతోష తగ్గ విషయం అన్నారు,

## బదినేహాల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసిన కూటమి నాయకులు



**కౌతాళం,ఆగస్టు 22 ప్రజా జ్యోతి**కౌతాళం మండలం బదినేహాళ్ గ్రామంలో శనివారం రోజున అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపన కొరకు భూమి పూజలో పాల్గొన్న కూటమి నాయకులు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో కౌతాళం మండలం బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు యస్.పెద్ద రమేష్ మరియు జనసేన మండల్ నాయకులు యస్.చిన్న,ఆలం, అంజి,యేసు,మేకల ఈరన్న మరియు టీడీపీ బదినేహాల్ ఇంచార్జ్ బి. నరసింహులు మరియు వై. ఈరన్న,వీరేష్,వలి మరియు గ్రామపెద్దలు దేవేంద్రప్ప,చిన్న ఉసెని,అయ్యప్ప, రంగస్వామి, ఉసెని, సోము,మహాదేవ, రవి,మొదలైన వాళ్ళు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



చెన్నూరు మండలంలోని లినేపాల్‌లి కు చెందినవారు దాదాపుగా 50 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అయితే నిన్నటి దినం నేపాల్ కు చెందిన నాయకులు ఇక్కడికి విచ్చేయడం జరిగింది. వీరు ఇలాంటి పరిస్థితులను మధ్య జీవనం సాగిస్తున్నారు. వీరి బాగోగులు ఎలా ఉన్నాయి, అంటూ నేపాల్ కు చెందిన నాయకులు ఇక్కడికి విచ్చేసి ఇక్కడున్న 50 కుటుంబాల వారికి ఒక యూనియన్ ఏర్పాటు చేసి ఆ యూనియన్ కు నాయకునిగా లికమాల్‌లి అనే యువకుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తదుపరి నేపాల్ కు సంబంధించిన వ్యక్తులకు ఎలాంటి సమస్యలున్న కమల్ వాటిని ఎదుర్కొని తగిన న్యాయం చేస్తాడని నమ్మి నేపాల్ కు సంబంధించిన వ్యక్తులందర్నీ మాట్లాడి ఏకగ్రీవంగా కమాల్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ పరిస్థితుల మధ్య కమాల్ కు నేపాల్ కు సంబంధించిన వారందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ గారికి



**విషయం:–** ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టిన నూతన పాఠ్యపుస్తకాలలోని విషయ పరిజ్ఞానాన్ని సమీక్షించి అవసర**మైన మార్పులు చేయుటకు గాను నంద్యాల జిల్లా గణిత ఉపాధ్యాయ బృందం పక్షాన విజ్ఞప్తి చేయుట**

**నంద్యాల:ఆగస్టు=22** ప్రజాజ్యోతి ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అనేక పోటీ పరీక్షలలోప్రతిభ కనపరుస్తూ, ఉన్నత స్థానాలను సాధిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం మన రాష్ట్రంలో అమలు అవుతున్న నాణ్యమైన పాఠ్య ప్రణాళిక, ఉపాధ్యాయుల సమర్థవంతమైనటు వంటి భోధన విధానం ప్రధాన కారణాలలో ఒకటి. అయితే ఇటీవల కాలంలో అమలులోనికి వచ్చిన విద్యా సంస్కరణల నేపథ్యంలో పాఠ్యాంశాలులో విషయపరిజ్ఞానం క్రమంగా తగ్గుతున్నదనే అభిప్రాయం పలువురు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టిన గణిత పాఠ్యపుస్తకాలలో కొన్ని అంశాలు విద్యార్థుల మేథో వికాసానికి అవసరమైన లోతైన అభ్యాసనాన్ని పూర్తిగా అందించలేకపోతున్నాయని ఉపాధ్యాయులు భావిస్తున్నారు. విద్యార్థి కేంద్రీకృత కృత్యాధార బోధన, బట్టి లేని విధానం,కృత్యాధారా భోధన , అవసరమే అయినప్పటికీ గణిత శాస్త్రంలో ప్రాథమిక నైపుణ్యాలు, ఎక్కాలు, గణిత ప్రక్రియలు, సూత్రాలు వంటి ప్రక్రియలపై పటిష్టమైన పునాది కూడా అంతే అవసరం. ఈ అంశాల మధ్య సమతుల్యత ఉండే విధంగా పాఠ్యాంశాలను రూపొందించడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అందువలన ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టిన నూతన పాఠ్యపుస్తకాలను ముఖ్యంగా గణిత పాఠ్యపుస్తకాలను అనుభ వజ్ఞులైన ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, విషయ నిపుణులతో సమగ్రంగా సమీక్షించి, అవసరమైన మార్పులు చేయవలసింది గా నంద్యాల జిల్లా గణిత ఉపాధ్యాయ బృందం పక్షాన విజ్ఞప్తి చేయుచున్నాము.

ధన్యవాదములతో,

నంద్యాల జిల్లా గణిత ఉపాధ్యాయ బృందం

# సాగునీటి సమస్య పరిష్కారానికి వైకుంఠం జ్యోతి నిరంతర కృషి

**టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్, సీనియర్ నాయకులు తోక వెంకటేష్**

**టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్, సీనియర్ నాయకుడు తోక వెంకటేష్**

**చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి కాలువల మరమ్మతులు వేగవంతం చేయాలి**

**ఆలూరు రైతాంగ సమస్యలపై గళమెత్తిన వైకుంఠం జ్యోతి**







**హోళగుంద,ఆగస్టు 22, ప్రజా జ్యోతి న్యూస్–** ఆలూరు నియోజకవర్గ రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడీపీ ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి జిల్లా నీటి పారుదల సలహామండలి సమావేశంలో రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కర్నూలు కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆమె, ఆలూరు నియోజకవర్గంలో సాగునీటి సరఫరా, కాలువల పరిస్థితి, వర్షాభావ పరిస్థితులపై ప్రధానంగా చర్చించారు.నియోజకవర్గ పరిధిలోని చివరి ఆయకట్టు భూములకు సైతం సకాలంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలను సమర్థవంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సాగునీటి కాలువల్లో పేరుకుపోయిన పూడికతీత, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు అవసరమైన సమయంలో నీరు అందేలా ముందస్తు ప్రణాళికతో సాగునీటి నిర్వహణ చేపట్టాలని సూచించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, ఎల్ఎల్సీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని ప్రసాద్లకు టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్, సీనియర్ నాయకుడు తోక వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం సాగునీటి సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకత్వానికి వారు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ కళాశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి నిమ్మల.





**పాలకొల్లు, ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఆగస్టు 22:** విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి స్వయంప్రతిపత్తి ప్రభుత్వ కళాశాలలో శనివారం పలు అభివృద్ధి పనులను మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు.కళాశాలలో రూ.34 లక్షల నిధులతో నిర్మించిన బాలికల వెయిటింగ్ హాల్ తో పాటు ఇతర అభివృద్ధి పనులను మంత్రి నిమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ బాలికలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు కళాశాలలో వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సి పి డి సి సభ్యులు డాక్టర్ ఎస్వీ రంగారావు,వైస్ ప్రిన్సిపల్ టీ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం రామకృష్ణ, డాక్టర్ వి డి వి విజయలక్ష్మి, సూపరిండెంట్ బి కనకలక్ష్మి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే ప్రతి గొంతుకకు వైసిపి అండగా ఉంటుంది

**కక్ష సాధింపు చర్యలు ఆపి, సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను**

**వెంటనే విధుల్లోకి తీసుకోవాలి జమ్మలమడక నాగమణి**



**కాకినాడ.ఆగస్ట్ 22 :(ప్రజా జ్యోతి)** కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక, నియంతృత్వ విధానాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు జమ్మలమడక నాగమణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వాన్ని లేదా కూటమి నాయకులను ఏ విషయంలోనైనా ప్రశ్నిస్తే "రెడ్ బుక్ రాజ్యాంగం" పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారని, సస్పెన్షన్లతో భయాందోళనలు సృష్టిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగాల్లో చేరే నాటికి లేని టెట్ నిబంధన నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరిన ఐదుగురు ఉపాధ్యాయ సంఘాల నాయకత్వాన్ని (కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన టీచర్లు అన్యాయంగా సస్పెండ్ చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు.దశాబ్దాల తరబడి సేవలు అందిస్తున్న లక్షలాది మంది సీనియర్ టీచర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, పార్లమెంట్ సభ్యుల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వడమే వారు చేసిన నేరమా అని సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. ఐఆర్, మెరుగైన పిఆర్సి , అమలు చేయకపోగా, పెండింగ్‌లో ఉన్న 5 డిఏలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగులకు అందాల్సిన పిఆర్సి బకాయిలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ , మెడికల్ రీయింబర్స్మెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సరెండర్ లీవ్స్ బకాయిలు దాదాపు రూ. 35,000 కోట్ల నుండి రూ. 40,000 కోట్ల వరకు ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు.ఉద్యోగుల పెన్షన్ వ్యవస్థపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా వారిని త్రిశంకు స్వర్గంలో నెట్టేశారని ధ్వజమెత్తారు.తమ న్యాయమైన హక్కులు, బకాయిల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులు, టీచర్లపై కక్షసాధింపు చర్యలు తక్షణమే నిలిపివేయాలని, అక్రమంగా సస్పెండ్ చేసిన ఐదుగురు ఉపాధ్యాయుల సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి, వారికి క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో అన్యాయానికి గురైన ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా నిలిచి, వారి పోరాటానికి మద్దతుగా న్యాయపరమైన, రాజకీయ పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. ప్రశ్నించే ప్రతి గొంతుకకు వైసీపీ అండగా ఉంటుందని జమ్మలమడక నాగమణి అన్నారు.

## బాధిత కుటుంబలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**ఆముదాలవలస,ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గనికి సంబంధించి ఆమదాలవలస మండలశీలో శనివారం పలు ఆత్మీయ పరామర్శలలో,వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు,మాజీ స్పీకర్ శ్రీకాకుళం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. ఆమదాలవలస మండలం అక్కులపేట గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు గురుగుబెల్లి ప్రభాకర్ ను పరామర్శించారు. ప్రభాకర్ అన్నయ్య ప్రసాద్ ఇటీవల మృతి చెందగా, ఆ కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా కొర్లకోట గ్రామానికి చెందిన సువ్వరి అప్పన్న ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని తమ్మినేని సీతారాం పరామర్శించి , బాధిత కుటుంబాలను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తమ్మినేని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అగరుబత్తీల తయారీ శిక్షణ

**– మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**– సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో ఉన్న శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అగరుబత్తీల తయారీలో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు సేవా సమితి కన్వీనర్ దున్న రాధాకృష్ణ తెలిపారు.యూనియన్ బ్యాంకు సహకారంతో ఈ శిక్షణ జరుగుతుందన్నారు.ఆసక్తి గల మహిళలు నాలుగు రోజుల్లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. 12 రోజులు పాటు మహిళలకు శిక్షణ అందించడం జరుగుతుందని కేవలం35 మందికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు శిక్షణ సాగుతుందని,మధ్యాహ్నం, భోజనం, సాయంత్రం స్నాక్స్ అందజేయడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తయిన తరువాత సర్టిఫికెటును అందజేస్తామని రాధాకృష్ణ పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నూతన వదూవరులనుఆశీర్వదించిన బీసీ ఇందిరారెడ్డి



**నంద్యాల కోవెలకుంట్ల:ఆగస్టు=22** ప్రజాజ్యోతి కోయిలకుంట్ల మండలం పొట్టిపాడు గ్రామానికి చెందిన శ్రీమతి గువ్వల సుభద్ర మరియు నాగేంద్రా రెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమార్తె వివాహ ముహూర్త వేడుకకు హాజరై కాబోయే నూతన వధువును ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

## గర్భిణి స్త్రీలను ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు ప్రోత్సహించాలి.

**పోదూరు ప్రాథమిక వైద్యాధికారి ఎస్ శ్రీ వాసవి.**



**పోదూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 22.** ప్రమాదకర లక్షణాలు లేని గర్భిణి స్త్రీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని పోడూరు మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి ఎస్ శ్రీ వాసవి అన్నారు. కవిటం హెల్త్ వెల్నెస్ సెంటర్ ను శనివారం సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ గర్భిణి స్త్రీలను నమోదు చేసి పరీక్షలు చేసి వారిలో ప్రమాదకర లక్షణాలు ఉన్నాయని గుర్తిస్తే ప్రసవ సమయంలో ముందుగా ఆసుపత్రిలో చేర్పించాలన్నారు. ప్రసూతి వైద్య నిపుణులు తో ప్రసవం చేయించడం ద్వారా మాతృ మరణములు గాని శిశు మరణములు గానీ సంభవించవని తెలిపారు అదే విధంగా గర్భిణి అని తెలిసిన వెంటనే టిటి ఇంజెక్షన్ లు చేయించడం ప్రతి నెల 9 వ తేదీన ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ కార్యక్రమం పథకం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వారిచే పరీక్షలు చేయించడం ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇప్పించడం చేసి సమతుల్య ఆహారం తీసుకోవడం గురించి గర్భిణి స్త్రీలు కు తెలపాలని సూచించారు.గర్భిణి స్త్రీలు తమ ప్రసవం జరిగే తేదీ ప్రసవం జరిగే ఆసుపత్రి ను ఎంపిక చేసుకోవాలని ఎస్ శ్రీ వాసవి తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె బి కె ఎస్ రమేష్ రెడ్డి ,ఆరోగ్య విస్తరణ అధికారి జె సత్య నారాయణ, పి హెచ్ ఎన్ ఎస్ మీరమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు సి హెచ్ పద్మ కుమారి యం హెచ్ యల్ ఝాన్సీ, హెల్త్ అసిస్టెంట్ లు జి అమ్మిరాజు, బి ధన జ్యోతి, ఉష పాల్గొన్నారు.

## నూతన వదూవరులనుఆశీర్వదించిన మంత్రి బీసీ జనార్ధన రెడ్డి



**నంద్యాల బనగానపల్లె :ఆగస్టు=22 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్యులు శ్రీ బింగిమళ్ళ సుబ్రహ్మణ్యం శెట్టి గారి కుమార్తె వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. వారికి భవిష్యత్తు జీవితం సుఖసంతోషాల తో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు మంత్రి బీసీ జనార్దనరెడ్డి

## చెన్నూరు పెన్నా నదికి జలకల, త్రాగునీటి అవసరాల కోసం శ్రీశైలం బ్యాక్ వాటర్

చెన్నూరులో మోస్తారు భారీ వర్షం



**చెన్నూరు, ఆగస్టు, 22,** శ్రీశైలం బ్యాక్ వాటర్ పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా జిల్లాలో తాగునీటి అవసరాలకు పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి నంద్యాల సమీపంలో కుందునదికి తాగునీటి అవసరాల కోసం నీటిని వదలడంతో శనివారం సాయంత్రానికి చెన్నూరు పెన్నా నది వద్దకు చేరుకున్నాయి, ఆదినిమ్మాయిపల్లి పెన్నా నది ఆనకట్ట నుంచి వేయి క్యూసెక్కులు పెన్నా నదిలోకి ప్రవహిస్తున్నది, కడప త్రాగునీటి అవసరాల కోసం ఇప్పటికే గండికోట మైలవరం జలాశయాల నుంచి త్రాగునీటి అవసరాల కోసం నీటిని వదులుతున్న విషయం తెలిసిందే, కడప మెయిన్ కేసీ కెనాల్ ద్వారా బుగ్గ వంక ద్వారా వాటర్ గండి, లింగంపల్లి త్రాగునీటి నీటి పథకాలకు నీటిని మళ్లీ ఇచ్చారు, ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుంచి కుందు నది ద్వారా త్రాగునీటి అవసరాలకు నీటిని వదిలారు, పెన్నా నదికి నీటిని వదల డంతో పరిసర ప్రాంతాల గ్రామాల్లో త్రాగునీటి బోర్లలో నీటిమట్టం జరుగుతుంది, చెన్నూరు మండల వ్యాప్తంగా శనివారం సాయంత్రం మోస్తరు భారీ వర్షం కురిసింది, ఐదు గంటల నుంచి6:30 వరకు వర్షం కురిసింది, ఈ వర్షం రైతులు సాగుచేసిన పంటలకు వెసులు బాటు కలిగింది, ఎండ వేడిమి ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు ఉపశమనం లభించింది,

## ఘనంగా కౌతాళంలో మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు.. ప్రతిభ హైస్కూల్లో మొక్కలు నాటిన అభిమానులు



**కౌతాళం,ఆగష్టు 22 ప్రజా జ్యోతి** కౌతాళం మండల కేంద్రంలో శనివారం రోజున ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు ప్రతిభ హైస్కూల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల నాటు కార్యక్రమం హాజరైన మెగా అభిమానులు,మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. కౌతాల మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్లో మెగా అభిమానులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి తమ అభిమానాన్ని చాటుకున్నారు.స్వయంకృషితో ఎదిగి మెగాస్టార్ గా, పద్మశ్రీ, పద్మ విభూషణ్ గా, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిరంజీవి సినిమాల్లోనే కాదు సేవలోనూ మేటి. చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్, కరోనా సమయంలో ఆక్సిజన్ బ్యాంకులతో వేలాది మందికి ఆపద్బాంధవుడిగా నిలిచారు.ఆ స్ఫూర్తితోనే కౌతాళం లో అభిమానులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు మరియు జనసేన పార్టీ మండల నాయకులు ఎస్ రామాంజనేయులు, చిరంజీవ సీనియర్ అభిమానులు దూద్ భాష,శ్రీనివాసులు, చందర్ రాజు, నరసింహులు, యూనిస్ భాష, జనసేన మండల నాయకులు మహదేవ,పవన్ కళ్యాణ్ అభిమాని మైనుద్దీన్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ ఈరన్న స్వామి ఆలయ అభివృద్ధికీ విరాళం

**కౌతాళం, ఆగష్టు 22 ప్రజా జ్యోతి** శనివారం రోజున కర్నూలు జిల్లా కోసిగి వాస్తవ్యులైన శ్రీ కె. శ్రీనివాసులు మరియు శ్రీమతి కె.కావ్య శ్రీ స్వామి వారి దేవాలయ అభివృద్ధి కొరకు 1,00,116/- రూపాయలు చెక్కు రూపేణా విరాళంగా చెల్లించి ఉన్నారు. వారికి దేవస్థానం వారు శ్రీ స్వామివారి శేష వస్త్రములు లడ్డు ప్రసాదములు అందించి ప్రత్యేక దర్శనం కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అర్చకులు జే.శివపుత్ర స్వామి మరి యు దేవాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.



# తుంగభద్ర జలాల కోసం కదం తొక్కిన రైతులు









**-తుంగభద్ర నది జలాల కోసం**

**-పార్టీలకు అతీతంగా ధర్నా లో పాల్గొన్న రైతులు**

**ఆగస్టు 22 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** ఆరుతడి పంటలకు అయినా నీళ్లు వదలండి అంటూ రైతుల ఆవేదన నేడు గోనెహాల్ అంబాపురం కెనాల్ వద్ద పూజలు నిర్వహించి ఈ కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించి ఆరుతడి పంటలకు అయినా నిరు వదలాలని రైతుల సమక్షంలో పూజలు నిర్వహించిన రాయదుర్గం మాజీ శాసన సభ్యులు మెట్టు గోవిందరెడ్డి రైతులు ఒకటే డిమాండ్ ఆరుతడి పంటలకు అయినా నీరు ఇవ్వక పొతే నీరహర దీక్షకు అయినా వెనుకాడమని ఈ కూటమి ప్రభుత్వనికి రైతులు హెచ్చరించారుతుంగభద్ర జలాల కోసం పార్టీలకు అతీతంగా రైతుల సమక్షంలో ధర్నాలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి గారు మాజీ శాసన సభ్యులు మెట్టు గోవిందరెడ్డి గారు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వంకు రైతుల పట్ల ఇసుమాంతైన కనికరం లేదు అని రైతులకు అన్ని విధాలుగా వెన్నుపోటు పొడిచింది అని ఏద్దేవ చేసారు..తుంగభద్ర డ్యామ్ లో 95 టీఎంసీలు నీళ్లు ఉన్నా కూడా రైతులకు నీళ్లు వదలడం లేదని తెలియజేశారు అనంతపురం జిల్లాలో రాయదుర్గం నియోజకవర్గన్ని కరువు నియోజకవర్గమూలో ఉండే అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి వర్షాలు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే ప్రతి రైతుకు ఎకరాకు 50 వేలు రూపాయలు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని మరియు రైతులందరూ కట్టిన ప్రీమియమును ఇన్సూరెన్స్ అమౌంట్ తిరిగి రైతులకు ఇవ్వాలని ,రైతుల తరపున కూటమి ప్రభుత్వం ఫ్రీగా ఇన్సూరెన్స్ కట్టాలని మెట్టు గోవింద రెడ్డి గారు కూటమి ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు.నియోజకవర్గం లో రైతుల గోడు పట్టించుకొనే నాధుడే లేదని ఆరుతడి పంటలకు అయినా నీరు ఇవ్వాలని వేడుకొన్న కనికరం లేకుండా పోయిందని కొనియాడారు.ఈ నెల 28వరకు ఈ కూటమి ప్రభుత్వనికి సాగు నీరు వదలడానికి ఆఖరి గడువు ఇస్తున్నామని తెలియజేసారు ఈనెల ఆగస్టు 28 తేదీ తర్వాత రైతుల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కూర్చుంటాము అని తెలియజేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా నీరు రప్పిస్తామని రైతులకు తెలియజేశారు సాగుకు లేదా కనీసం ఆరుతడి పంటకు నీరు ఇవ్వకపోతే రైతుల ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా రైతులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నూనెపల్లి పురపాలక ఉన్నత పాఠశాలలో ఘనంగా 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ నంద్యాల' కార్యక్రమం

**ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**పరిశుభ్రమైన, పచ్చని నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు.**

**నంద్యాల: ఆగష్టు= 22: ప్రజాజ్యోతి** నంద్యాల పురపాలక సంఘం మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూనెపల్లిలోని పురపాలక ఉన్నత పాఠశాల (మున్సిపల్ హైస్కూల్) ప్రాంగణంలో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ నంద్యాల' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి ఫరూక్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, స్వచ్ఛతా కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా "పరిశుభ్రమైన నగరాలు - పచ్చని పల్లెలు" లక్ష్యంగా 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' ఉద్యమం ముందుకు సాగుతోందని తెలిపారు . పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు స్వచ్ఛత, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, మనమందరం కలిసి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమై న నంద్యాలను నిర్మించుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, మెప్మా పీడీ వెంకట దాసు, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఉర్దూ డిఐ అస్మద్దీన్, మాజీ కౌన్సిలర్లు వాకా శివశంకర్ యాదవ్ , మిద్దె ఉసేని, సుంకన్న, గుద్దేటి వెంకటేశ్వర్లు , బ్యాంకు తిమ్మయ్య , జెపి , సాయిరాం రాయల్ తోటరామయ్య, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయు రాలు విజయ కుమారి పద్మావతి ఉపాధ్యాయులు శాంత కుమారి మూబినా, నాగరాజు, భరత్ రెడ్డి, ఆదిశేషయ్య మరియు మున్సిపల్ అధికారులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు , ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇంటింటికి సుపరిపాలన కార్యక్రమం



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: ఆగస్టు22: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా విజయవంతంగా రెండేళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూపురం శాసనసభ్యులు శ్రీ నందమూరి బాలకృష్ణ పిలుపు మరియు ఆదేశాల మేరకు చౌలూరు పంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఈరోజు సాయంత్రం 5:00 గంటలకు ఇంటింటికీ సుపరిపాలన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ ఎమ్మెల్యే పిఏ శ్రీ బాలాజీ ఆంధ్రప్రదేశ్ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ బేవనహల్లి ఆనంద్ హిందూపూర్ మండల కన్వీనర్ శ్రీ హెచ్.ఎన్. రాము మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ అశ్వత్ రెడ్డి క్లస్టర్-2 ఇంచార్జ్ శ్రీ ప్రదీప ముఖ్య నాయకులు శ్రీ అరుణాచల్ రెడ్డి శ్రీ ఉమాశంకర్ రెడ్డి శ్రీ మనమంత రాయుడు శ్రీ చిక్కిరప్ప బిసి సెల్ ప్రెసిడెంట్ శ్రీ బాబు తెలుగు యువత అధ్యక్షుడు శ్రీ రామకృష్ణ మాజీ జడ్పిటిసి శ్రీరాములు ప్రసన్నకుమార్ స్టోర్ డీలర్ శ్రీనివాస్ హరీష్ మాజీ ఎంపీటీసీ శ్రీ ఆంజనేయులు నాగేష్ అమర్ ఆయకట్ట చైర్మన్ మూర్తి మాజీ మెంబర్ నాగరాజు మాజీ మెంబర్ చంద్ర టీజీ.నాగరాజు బోర్వెల్ నాగరాజు విజయ్ తల రవి మురళి అన్న రాము హరి టీజీ నాగరాజు రమేష్ మరియు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటా తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు

# అభివృద్ధి వైపు నడుస్తున్న కూటమి ప్రభుత్వ పాలన

నాడు వైసిపి ది విధ్వంస పాలన

మంత్రి నిమ్మల రామా నాయుడు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 22.**నాడు వైసిపి ఐదేళ్ల పాలన విధ్వంసా లతో అరాచకంగా సాగగా నేడు కూటమి ప్రభుత్వం పాలన అభివృద్ధి వైపు నడుస్తున్నదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో శనివారం రూ.7.35 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పాత్రికేయులతో మాట్లాడారు. గొడ్డలి పార్టీ ప్రభుత్వం.స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి కనీసం రంగులు కూడా వేయలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు వంద పడకల ప్రభుత్వాసుపత్రి నూతన భవనానికి రూ 12.60 కోట్లు నిధులు తీసుకువస్తే వైసీపీ ఐదేళ్లలోనూ పూర్తి చేయలేకపోయిందన్నారు. జరిగిన కొద్ది పనుల్లోనూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రారంభోత్సవానికి నోచుకోకుండానే గోడలు సైతం బీటలు తీసాయని అన్నారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు అభివృద్ధిని గాలికి వదిలేసి గొడ్డలి పార్టీ నాయకులు మొద్దు నిద్రపోయారన్నారు. గత ఐదేళ్లు అభివృద్ధిని పట్టించుకోలేని గొడ్డలి పార్టీ నాయకులకు అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత లేదని మంత్రి రామానాయుడు మండిపడ్డారు. పాలకొల్లు ను అభివృద్ధి, ఆదర్శంగా అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంగా కష్టపడి పనిచేస్తున్నానని మంత్రి తెలిపారు.

# ఆశ్రమపాఠశాల విద్యార్థులకు వైద్యసేవలు!..

### వికలాంగుడికి పరామర్శ!..

### తెలుగుదేశం,పార్టీబృందం సభ్యులు!..

**వి.ఆర్. పురం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**సున్నం వారిగూడెం, ఆశ్రమ పాఠశాలో విద్యార్థులు,జ్వరంతో బాధపడుతూ రేఖపల్లి పి.హెచ్.సి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్,పర్యవేక్షణలో వైద్య సేవలు పొందుతున్నారని, రంపచోడవరం, నియోజకవర్గ శాసన సభ్యురాలు,ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి, ఆదేశాను సారం, పరామర్శించడం జరిగిందని, తెలుగుదేశంపార్టీఅధ్యక్షులు బొర్ర నరేష్ కుమార్, స్పష్టం చేశారు.శనివారం,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,జడ్పి.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, ఆధ్వర్యంలో డిప్యూటీ డి.ఎమ్ హెచ్.వో( ఇంచార్జ్ ) విశ్వచైతన్య, రేఖపల్లి, పి.హెచ్.సి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలోఫర్, ఆధ్వర్యంలో మండలంలోని, మంచానికి పరిమితమైన



వికలాగులను, వారి, వారి, ఇంటివద్ద పరిశీలించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా రేఖపల్లి, పి.హెచ్.సి,లో జ్వరంతో భాధపడుతున్న సున్నం వారిగూడెం, ఆశ్రమ పాఠశాల విద్యార్థులను, తెలుగుదేశం పార్టీ బృందం పరామర్శించడం జరిగిందని, పేర్కొన్నారు. రేఖపల్లి, పి.హెచ్.సి.లో, విద్యార్థులకు చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు.



విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. 24 గంటలు అందుబాటులో ఉండి విద్యార్థుల కు వైద్యసేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బొర్రా నర్సింహారావు, సూరిబాబు, భాను, ముత్యాలరావు, కణితి మధుబాబు,రేవు సింహాచలం, అప్పాజీ, మోదుగు వెంకన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### -------హోళగుంద ఎస్సై దిలీప్‌కుమార్

### మహిళలపై నేరాలు, సైబర్ నేరాలపై గజ్జహల్లిలో అవగాహన కార్యక్రమం





**హోళగుంద, ఆగస్టు 22,ప్రజా జ్యోతి న్యూస్ –** మహిళలపై నేరాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోళగుంద ఎస్సై దిలీప్‌కుమార్ సూచించారు. మండలంలోని గజ్జహల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో మహిళలపై నేరాలు, సైబర్ మోసాలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ లోన్ యాప్ మోసాలు, ముద్ర లోన్ పేరుతో మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, హనీ ట్రాప్‌లు తదితర సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.మహిళలు, బాలికల రక్షణకు సంబంధించిన నిర్భయ చట్టం, పోక్సో చట్టం తదితర చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలపై వేధింపులు లేదా నేరాలు చోటుచేసుకుంటే పోలీసులను వెంటనే ఆశ్రయించాలని సూచించారు.అలాగే రోడ్డు భద్రతలో భాగంగా ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని ఎస్సై దిలీప్‌కుమార్ సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు సంయమనం పాటించాలని, ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా ప్రజాశాంతి, శాంతిభద్రతలకు భంగం కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి నిమ్మల రామానాయుడు.



**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఆగస్టు 22.** రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం పాలకొల్లులో రూ 7:35 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు జరిపారు టిడ్కో గృహాల కాలనీ ప్రాంతంలో రూ రెండు కోట్లతో నిడదవోలు నర్సాపురం కాలువపై నిర్మించిన వంతెనను, ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన నిర్మించిన బస్సు షెల్టర్ ను నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతం లో రూ.85 లక్షలతో నిర్మించిన డ్రైనేజీని ప్రారంభించారు. రూ.1.67 లక్షలతో పాలకొల్లు ప్రభుత్వ ఆస్పత్రి వద్ద నిర్మించనున్న కాంపౌండ్ వాల్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. రూ. 35 లక్షలతో నిర్మించిన సులబ్ టాయిలెట్లను ప్రారంభించారు. రూ 40 లక్షలకు అదనంగా 50 లక్షలతో బ్రాడీపేటలో నిర్మితమవుతున్న తూర్పు కాపు కళ్యాణ మండపం అదనపు పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 57.30 లక్షలతో ఏ ఎస్ ఎన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్మించిన మహిళల మీటింగ్ హాల్ కు కాంపౌండ్ వాల్ కు ప్రారంభం చేశారు. రూ 1.40 లక్షలతో దాసరి నారాయణరావు మహిళా డిగ్రీ కళాశాలలో నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవ శంకుస్థాపన కార్యక్రమాలలో కూటమి నాయకులు స్థానిక ప్రజలు మహిళలు కళాశాల విద్యార్థులు లెక్చరర్లు మంత్రి నిమ్మల రామానాయుడు ని ఘనంగా స్వాగతించారు మంత్రి నిమ్మల రామానాయుడు వెంట నియోజకవర్గ కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు. కార్యక్రమాల అనంతరం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు పాత్రికేయులతో ముచ్చటించారు.

# మద్దిలేటి స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా దళిత మహిళ రమాదేవి ఎంపిక

**ప్యాపిలి, ఆగష్టు 22. బేతంచెర్ల:**ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం, శ్రీ లక్ష్మీ మద్దిలేటి నారసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా మండల పరిధిలోని వెంకటాంపల్లె గ్రామానికి చెందిన దళిత మహిళ శ్రీమతి ఎలక పెంట రమాదేవి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు నాయకులు, స్థానికులు మరియు గ్రామస్తులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక దళిత మహిళకు ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన మద్దిలేటి స్వామి ఆలయ పాలక మండలిలో సభ్యురాలిగా సముచిత స్థానం కల్పించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ, దళిత వర్గానికి చెందిన మహిళకు ఈ అరుదైన అవకాశం కల్పించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ముఖ్యంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారికి స్థానిక ప్రజలు, దళిత సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..



ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు రమాదేవి గారు శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆకాంక్షించారు. ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమితులైన రమాదేవి గారికి పలువురు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.

# అణగారిన వర్గాల హక్కుల సాధనకై ఐక్యంగా కృషి చేద్దాం

### హోళగుంద మండలంలో ఎమ్మార్పీఎస్

### -ఎంఎస్పి నూతన గ్రామ కమిటీల నిర్మాణం

**హోళగుంద, ఆగస్టు 22, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండలంలోని వివిధ గ్రామాల్లో గత రెండు రోజులుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్), మాదిగ స్టూడెంట్ పవర్ (ఎం ఎస్ పి) నూతన గ్రామ కమిటీల నిర్మాణ కార్యక్రమం మండల అధ్యక్షులు కెంచప్ప, దేవప్ప ఆధ్వర్యంలో శనివారం ఆయా గ్రామాల్లో నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇన్‌చార్జి సంజప్ప మాదిగ, ఎం ఎస్ పి మాజీ జిల్లా కార్యదర్శి పకీరప్ప మాదిగ, ఆలూరు తాలూకా కో–ఇన్‌చార్జి మల్లికార్జున మాదిగ హాజరై నూతనంగా ఎంపికైన గ్రామ కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల సాధన, సామాజిక సమానత్వం, రాజ్యాధికార సాధన లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి సంఘటిత శక్తిని మరింత బలోపేతం చేసి, రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకునే దిశగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.యువత, మహిళలు, ప్రతి కుటుంబాన్ని ఉద్యమంలో భాగస్వామ్యం చేస్తూ సామాజిక గౌరవం, సమానత్వం, విద్య, ఉపాధి, రాజకీయ సాధికారత కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరకన్వి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పల్లి ఈరన్న, ఎం ఆర్ పి ఎస్ సీనియర్




నాయకులు పంచగుండిగా వెంకటేష్, ఎం ఎస్ పి సీనియర్ నాయకులు గోవర్ధన్, శేషగిరి, హనుమప్ప, హెచ్‌బీ ఆంజనేయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ కమిటీ నాయకులు ఎల్లప్ప, కృష్ణ, అనిల్, వీరేష్, తిప్పన్న, ఉసేనప్ప, గోపాల్, బిలేకల్లప్ప, మారెప్ప, శివప్ప, శేఖర్, మహానంది, రామప్ప తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నూతనంగా ఏర్పడిన గ్రామ కమిటీలు గ్రామస్థాయిలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి, అణగారిన వర్గాలకు సమానత్వం, ఆత్మగౌరవం, రాజ్యాధికారం సాధించే దిశగా ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.

## తేడావస్తే తాటతీస్తాం!..

### కొత్త వ్యక్తులపట్లనిఘాపెట్టండి!..

### పటిష్టమైనగస్తీ ఏర్పాటు చేసాం!..

### ఎస్సైషేక్ సాధిక్!..



**వి.ఆర్.పురం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**మండల ప్రజలు కొత్త వ్యక్తుల పట్ల, జాగ్రత్తగా ఉండాలని, ఎస్సై ఎస్.డి సాధిక్, సూచించారు. శనివారం ఈ సందర్భంగా ఎస్సై ఎస్.డి సాధిక్, ప్రెస్ నోట్ విడుదల చేశారు.మండల ప్రాంత ప్రజలకు పోలీసువారి హెచ్చరిక చేస్తున్నామని మండలంలోని వివిధగ్రామాల్లో అనుమానిత వ్యక్తులు తిరుగుతున్నారని, సమాచారం ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. అదే విధంగా భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం, పరిసర ప్రాంతాల నుంచి పాతసామాన్లు,ప్లాస్టిక్ వేరుకోవదానికి, కొనడానికి వచ్చి మీగృహాలవద్ద తనిఖీలుచేసి రాత్రి సమయంలో దొంగతనాలు చేయడానికి అవకాశం ఉందని అనుమానితులుగా భావిస్తే స్టేషన్ కి,సమాచారంఇవ్వాలని కోరారు. అనుమానితులు, ఎవరైనా కొత్త వ్యక్తులు, వస్తే వారిపట్లనిఘాఉంచి వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని, సూచించారు.ప్రతీరోజూ రాత్రి వేళల్లోఅర్ధరాత్రి గస్తీ ఏర్పాటు చేసినట్లువివరించారు.రాత్రి వేళ నిఘాగట్టిగా ఏర్పాటుచేశామని తేడావస్తే తాటతీస్తామని హెచ్చరించారు.అనుమానంవస్తే పరిస్థితి వేరేరకంగా ఉంటుందని వ్యాఖ్యానించారు.

## విహార యాత్రకు వెళ్లి సులేకేరి వాసులు మృతి



**కౌతాళం ఆగస్టు 22 ప్రజా జ్యోతి** హంపీ సమీపంలోని తుంగభద్ర నదిలో విహార యాత్రకు వెళ్లి గల్లైంతన కౌతాళం సుళేకేరి గ్రామానికి చెందిన యాస్మీన్(13),షాహీన్ (38) గల్లంతయి నారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగారు. వీరి కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఏజెన్సీవిద్యార్థుల్లోఅద్భుతప్రతిభ!..

### క్రీడల్లో ప్రతిభచాటిన విద్యార్థినులు!..

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక!..



**వి.ఆర్.పురం,ఆగస్టు22(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఏజెన్సీ విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ కె.జి.బి.వి,రేఖపల్లి,విద్యార్థినిలు క్రీడల్లో,అద్భుత ప్రతిభచాటుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హాకి మంత్రికుడు జయంతి పర్యవేక్షణలో నిర్వహించిన క్రీడాపోటీల్లో,పూసం నాగవెంకట త్రివేణి, కుంజ జానకి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న పూసం నాగవెంకటత్రివేణి,అండర్--17 విభాగం లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానంసాధించి అమరావతిలో జరగనున్నరాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు.అలాగే ఇంటర్ సెకండియర్ విద్యార్థిని కుంజ జానకి,అండర్--23,విభాగం హైజంప్‌లో ప్రథమస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హతసాధించారు.విద్యార్థినుల ప్రతిభను ప్రిన్సిపాల్ పి. వెంకమ్మ,పీ.ఈ.టీ,కృష్ణవేణి, అభినందించారు.రాష్ట్రస్థాయి పోటీలోనూ ఉత్తమప్రతిభ కనబరిచిపాఠశాలకు,ఏజెన్సీ ప్రాంతానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినులవిజయంతో కళాశాలలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

## సేవా కార్యక్రమాలకు చిరునామా.... మెగాస్టార్ చిరంజీవి

### ------మెగా అభిమానులు

### ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**హోళగుంద, ఆగస్టు 22, ప్రజా జ్యోతి న్యూస్ –** మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను హోళగుందలో చిరంజీవి అభిమానుల సంఘం నాయకులు, జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులు ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు.జనసేన మండల కన్వీనర్ అశోక్, చిరంజీవి అభిమాన సంఘం నాయకులు రవికాంత్, విరుపాక్షి మాట్లాడుతూ.. చిరంజీవి సినీ రంగంలో అగ్రనటుడిగా రాణించడంతో పాటు సమాజ సేవలోనూ తనదైన ముద్ర వేశారని అన్నారు. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం, నేత్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారని, కరోనా విపత్కర సమయంలో వైద్య కేంద్రాలకు ఉచితంగా ఆక్సిజన్ అందించి ఎంతోమందికి అండగా నిలిచారని కొనియాడారు.

**మెగా యూత్ ఫోర్స్‌లో కొత్త బాధ్యతలు**

ఆలూరు నియోజకవర్గ మెగా యూత్ ఫోర్స్ కార్యవర్గ సభ్యులుగా తరుణ్ కుమార్, ఆది బసవ, రవి, సుభాన్ ఎంపిక కావడంతో మెగా అభిమానులు వారిని ఘనంగా సత్కరించారు. యువత సేవా కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొనాలని నాయకులు ఆకాంక్షించారు.

**సేవా స్ఫూర్తిని కొనసాగిస్తాం**

చిరంజీవి ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, జనసేన అభిమాన నాయకులు పెన్నేష్,వెంకటేష్, రమేష్, శ్రీనివాసులు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## :-సాగు నీరు లేక బోసిపోయిన రిజర్వాయర్లు, తుంగభద్ర నది, ఎల్లెల్సీ కాలువలు.

## :-సాగు చేసిన పంటలకు వర్షాలు లేక సాగునీరందక ఎండిపోతున్న పంటలు..



**కౌతాళం, ఆగష్టు 22 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గం రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైం దని వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి అన్న అన్నారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్న ఆదేశాల మేరకు మంత్రాలయం మండలంలోని రచ్చుమర్రి గ్రామ శివారులో ఉన్న పలు రిజర్వాయర్లలను ఆయన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు/ఆదోని అసెంబ్లీ పరిశీలకులు ఆర్. పురుషోత్తం రెడ్డి అన్న, వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమారెడ్డి అన్న, సి. వి. కాంత రెడ్డి అన్న,రచ్చుమర్రి గ్రామ రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురవకపోవడంతో రిజర్వాయర్లలు, తుంగభద్ర నది, ఎల్లెల్సీ కాలువ లు బోసిపోయాయన్నారు. రైతులు ఆశించిన స్థాయిలో వర్షం లేకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు దిగుబడి లేక లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.సాగు, తాగు నీరు లేక రాయలసీమ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తుంగభద్ర డ్యాం లో గతంలో 83 టీఎంసీలు ఉన్నప్పటికీ మన ఏపీ వాటా కింద రావాల్సిన వాటాను ఎల్లెల్సీ, తుంగభద్ర నది నీరిచ్చి అన్నదాతలను ఆదుకోవడం జరిగింది.ఇప్పుడు 93 టీఎంసీలు నీరు ఉన్నప్పటికి ఏపీకి ఎల్లెల్సీ, తుంగభద్ర నది కి రావాల్సిన నీరు కూడా రాలేదు. గత కొద్ది రోజుల క్రితమే మా ఎమ్మెల్యే బళ్లారి లో ఎల్లెల్సీ, తుంగభద్ర నది కి రావాల్సిన నీటి వాటాను వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. ఇక నిర్లక్ష్యం వహిస్తే కర్నూలు కలెక్టరేట్ వద్ద నియోజకవర్గమే కాకుండా జిల్లా లోని రైతాంగంతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి దీర్ఘకాలిక ఆలోచన తో అన్నదాతలు సాగు చేసిన పంటలకు ప్రభుత్వమే బీమా చేయించే దని గుర్తు చేశారు... అదే విధంగా ఎల్ నినో తీవ్రత గురించి నియోజకవర్గంలో నిపుణుల పర్యటించిన సమయంలో కూడా రైతులు పూర్తి స్థాయిలో ఆశించిన పంటలు రాక ఇబ్బందులు పడుతున్నారు అని గుర్తించారు... ఇంత వరకు పంట నష్టం ప్రకటించలేదు... కావున బీమ కంపెనీలే కాకుండా కూటమి ప్రభుత్వం కూడా నష్ట పరిహారం అందించి అన్నదాతలను ఆదుకోవాలని కోరారు...

**నియోజకవర్గం లో పంటల బీమా చేయించుకున్న రైతుల వివరాలు:**

1. మంత్రాలయం నియోజకవర్గం లో పీఎంఎఫ్ బి వై కింద 16,279 మంది 14583 హైక్టార్లు 7,291,500(దాదాపు 72 లక్షలు)

ఆర్డబ్ల్యూబిసిఐఎస్(వాతావరణం) పైన ఆధారపడి 28,858 మంది రైతులు 27,063 మంది హైక్టార్లు 135,315,000(దాదాపు గా 13 కోట్ల రూపాయలు)

అయితే నియోజకవర్గంలో 5 ఎకరాలు ఉంటే 2 లేదా 3 ఎకరాల చొప్పున ఇన్సూరెన్స్ చేయించారు... ఎందుకంటే కరువు పరిస్థితిలో అదనపు భారం మోయలేక నియోజకవర్గం లో ఉన్న రైతులు తమ భూములకు పూర్తి స్థాయిలో కాకుండా 60 నుంచి 70 శాతం వరకు మాత్రమే ఇన్సూరెన్స్ చేయించుకున్నారు...

వర్షపాతం వివరాలు:

జూన్ 26 : 78.9శాతం గాను - 74.3 శాతం నమోదు కాగ - 5.8

జూలై 26: 90.5 శాతం గాను - 38. 8 శాతం నమోదు కాగ
-57.1

ఆగస్టు 20 వరకు 75 శాతం గాను 42.5 శాతం నమోదు -43.4 గా నమోదైంది.

**మండలాల వారీగా వివరాలు :**

1. మంత్రాలయం మండలంలో పీఎంఎఫ్ బి వై కింద 2583 మంది రైతులు 1950 హెక్టార్లు.

ఆర్డబ్ల్యూబిసిఐఎస్ 6415 మంది రైతులు 6045 హెక్టార్లు

2. కోసిగి మండలం లో 2294 మంది
పీఎంఎఫ్ బి వై కింద 1887 హెక్టార్లు, ఆర్డబ్ల్యూబిసిఐఎస్ కింద 6924 మంది 5828 హెక్టార్లు

3. పెద్దకడబూరు మండలం లో 4727 మంది పీఎంఎఫ్ బి వై 3780 హెక్టార్లు, ఆర్డబ్ల్యూబిసిఐఎస్ 5989 మంది 4770 హెక్టార్లు

4. కౌతాళం మండలం లో పీఎంఎఫ్ బి వై 6675 మంది 6966 హెక్టార్లు, ఆర్డబ్ల్యూబిసిఐఎస్ కింద 9530 మంది రైతులు 10420 హైక్టార్లు

# భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి





**ఎమ్మెల్యే కోట్ల**

**మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్‌గా ఉన్నం**

**ఎల్లా నాగయ్య ఏకగ్రీవ ఎన్నిక**

**మద్దిలేటిస్వామి ఆలయ చైర్మన్ గా**

**ప్రమాణస్వీకారం చేస్తున్న ఉన్నం ఎల్ల నాగయ్య**

**బేతంచర్ల:ఆగస్టు22,(ప్రజా జ్యోతి)** భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ వారికి మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ అభివృద్ధికి పాలక మండలి సభ్యులు సమిష్టి బాధ్యతతో కృషి చేయాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సూచించారు.శనివారం బేతంచర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి స్వామి దేవస్థానంలో ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆలయ ఉపకమిషనర్, ఈఓ ఎం. రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులు ఉన్నం ఎల్లా నాగయ్యను ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌కు ఎమ్మెల్యే కోట్ల అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని, భక్తులకు అన్ని విధాలా మెరుగైన సేవలు అందించేలా ధర్మకర్తల మండలి పనిచేయాలని సూచించారు. చైర్మన్ ఉన్నం ఎల్లా నాగయ్యతో పాటు సభ్యులుగా ఏ. మహేష్ కుమార్, నిడిగంటి సుబ్రహ్మణ్య శర్మ, జువాజి శ్రీలక్ష్మి, ఎం. శేషాపణి, కె.పి. భూపాల్ రెడ్డి, లొద్ద పద్మావతి, వై. రమాదేవి, సి. రజని, క్రిష్టపాడు చంద్ర, నైనవత్ శాంత్రి భాయ్, బి. తిరుమలమ్మ, ఎక్స్అఫిషియో మెంబర్‌గా మద్దిలేటి స్వామి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల సీఐ డి.వెంకటేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ అడ్వకేట్ భాస్కర్ రెడ్డి ఎస్ఐ కేశవరెడ్డి దేవర నారాయణ పారిశ్రామికవేత్త ఉన్నం పురుషోత్తం రావు మాజీ ఎంపిటిసి జాకిరిల్లా బేగ్ , ఉన్నం సుధాకర్, తిరుమలేష్ చౌదరి కౌన్సిలర్ రామాంజనేయు లు బిజెపి మధు మోహన్ రెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి లొద్దశేఖర్ ,ఆర్ యస్ రంగాపురం టిడిపి నాయకులు వారాల రాముడు లొద్ద రామమద్దయ్య ఆవులదొడ్డి మద్దిలేటి, అవుకు రమేష్ దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధ్యక్షతన మండల పరిషత్ సమావేశం



**-ఎమ్మెల్యే సత్యప్రభ హాజరు**

**--మండల అభివృద్ధికి కృషి చేస్తానన్న ఎమ్మెల్యే సత్యప్రభ**

**--మండల అభివృద్ధికి ఎంపీటీసీలకు,అధికారులకు ధన్యవాదాలు**

**--ఎంపీటీసీలకు సెప్టెంబర్ 20న ఘన సత్కారం**

**--ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి**

**కాకినాడ జిల్లా ఆగష్టు 22(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మండల పరిధిలోని గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ ఏలేశ్వరం మండల అభివృద్ధికి ఎల్లప్పు డూ కృషి చేస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తోందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.మండలంలోని గ్రామాల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. మండల పరిషత్ కార్యవర్గం ఐదేళ్ల పదవీకాలం సెప్టెంబర్‌తో పూర్తికానుందని,ఇదే చివరి సర్వసభ్య సమావేశమని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పేర్కొన్నారు.ఈ ఐదేళ్లలో మండల అభివృద్ధికి కృషి చేశామని,మండల పరిషత్ సమావేశాల్లో చర్చించిన పలు అభివృద్ధి పనులను పూర్తి చేయగలిగామని అన్నారు.గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారం అందించారని పేర్కొన్నారు.ఐదేళ్ల ప్రయాణంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఐదేళ్ల ప్రయాణంలో తమతో కలిసి పనిచేసిన ఎంపీటీసీ సభ్యులను సత్కరించనున్నట్లు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ప్రత్యేకంగా ప్రకటించారు. సెప్టెంబర్ 20న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సమక్షంలో ఎంపీటీసీ సభ్యులకు ఘన సత్కారం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్యలక్ష్మి,సాదే లోవరాజు,ఎంపీటీసీలు యిజనగిరి శివప్రసాద్,పసల సూరిబాబు,బుద్ధ సత్యవతి, కొప్పుల బాబ్జి, కాలారి గిరీష,అలమండ నాగు,బొద్దు మంగ,పసల నాగేశ్వరరావు, తహసీల్దార్ కె కీర్తి, ఎంపీడీవో రామరాజు వర్మ,సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ కిరణ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ప్రకృతి సేద్యం చేరువ చేయడమే లక్ష్యం




**ప్యాపిలి, ఆగష్టు 22.( తెలుగుప్రభ ) :పాయింట్ పర్సన్ల శిక్షణ** ?రైతాంగానికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను చేరువ చేయడంలో పాయింట్ పర్సన్లు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్యాపిలి మండల మాస్టర్ ట్రైనర్ చిన్న పుల్లయ్య, మండల నోడల్ బీఆర్పీ ఓనర్ సుధాకర్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించిన 2వ బ్యాచ్ వీవో స్థాయి బీఆర్పీ పాయింట్ పర్సన్ల రెండు రోజుల ప్రత్యేక శిక్షణా తరగతులు శనివారంతో ఘనంగా ముగిశాయి.పెద్దపోదిళ్ల, పోతుదొడ్డి, మెట్టుపల్లి, జలదుర్గం, గార్లదిన్నె క్లస్టర్ల పరిధి నుంచి హాజరైన పాయింట్ పర్సన్లకు క్షేత్రస్థాయి విధులు, బాధ్యతలపై శిక్షకులు పూర్తి అవగాహన కల్పించారు. వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎల్ నినో ప్రభావం, పీఎండీఎస్ విధానం, ఏ-గ్రేడ్ మరియు ఏటీఎం మోడళ్ల ప్రాముఖ్యతను వివరించారు. ముగింపు సెషన్‌లో పంటల ఎదుగుదలకు తోడ్పడే గ్రోత్ ప్రమోటర్లైన కోడిగుడ్డు-నిమ్మరసం, పేడ-ఇంగువ-మూత్రం ద్రావణాల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ చిన్న పుల్లయ్యతో పాటు రిసోర్స్ పర్సన్లు సుధాకర్, వేణుగోపాల్, సూర్యనారాయణ, మనోహర్, సిబ్బంది మరియు పలు క్లస్టర్ల పాయింట్ పర్సన్లు పాల్గొన్నారు.

## బాపట్ల పర్యాటకానికి బే ఆఫ్ బాపట్ల కొత్త చిరునామా



**బాపట్ల ఆగష్టు 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పర్యాటక విశేషాలను ప్రపంచానికి పరిచయం చేసేలా రూపొందించిన బే ఆఫ్ బాపట్ల అంతర్జాల స్థలం అభినందనీయమని జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామాన వెంకట శివన్నారాయణ అన్నారు.పట్టణంలోని శృంగారపురంలో శనివారం బే ఆఫ్ బాపట్ల రూపకర్త విన్నకోట చాందిని శ్రీని జనసేన నాయకులు ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ సూర్యలంకతో పాటు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు ఈ ప్రయత్నం ఉపయోగపడుతుందన్నారు. బాపట్ల పర్యాటక ప్రాధాన్యాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెగా యూత్ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్ తేజా, మనాలి చైతన్య, దాదా, జిడుగు మాధురి, జ్యూస్ శ్రీను, శివయ్య, సత్యనారాయణ, వెంకటరావు, సాయిబాబు, సాయిరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జాతీయ పురస్కారం అందుకున్న ప్రాణదాత సేవా సమితి సభ్యుడు బంటనహాల్ హనుమంతు



**గుంతకల్లు ఆగష్టు 22 (ప్రజా జ్యోతి):** గుంటూరు జిల్లా పొన్నూరు మండలం నందు ప్రగడ కోటయ్య కళ్యాణ మండపంలో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ పదవ వార్షికోత్సవం సందర్భంగా అధ్యక్షులు తిరుమల శెట్టి, ఉమా శంకర్ బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ క్యాంపు తో పాటు సమాజంలో స్వచ్ఛం దంగా సేవ చేసేటువంటి వారిని గుర్తించి అవార్డ్ అందించటం జరిగింది. ఇందులో భాగంగా గుంతకల్లు ప్రాణదాత సేవా సమితి చేస్తున్న సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారు. మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ పదవ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి వంగవీటి ఆశ కిరణ్ చేతుల మీదుగా చత్రపతి శివాజీ మహారాజ్ జాతీయ పురస్కారం అందుకున్న గుంతకల్లు ప్రాణదాత సేవా సమితి సభ్యుడు బంటన హాల్ హనుమంతు. అవార్డు అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తో మా మీద ఇంకా ఎక్కువ బాధ్య త పెరిగిందని అన్నారు. ఈ అవార్డు మా సంస్థ సభ్యులు అందరికీ అంకితం అని అన్నారు.

# గొల్లప్రోలులో అంబరాన్నంటిన మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సంబరాలు!





**రాయవరం సెంటర్‌లో అంగరంగ వైభవంగా వేడుకలు.. భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసిన అభిమానులు, జనసేన నాయకులు**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మెగాస్టార్, పద్మభూషణ్ కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలు గొల్లప్రోలు లో అంగరంగ వైభవంగా జరిగాయి. చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని రాయవరం సెంటర్‌లో మెగా అభిమానులు, చిరంజీవి సేవా సమితి ప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయవరం రోడ్డు ప్రాంతం మొత్తం అభిమానుల సందడితో పండుగ వాతావరణాన్ని తలపించింది. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రాయవరం సెంటర్‌లో భారీ కేక్‌ను ఏర్పాటు చేశారు. గొల్లప్రోలు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, మెగా అభిమానుల సమక్షంలో కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అభిమానులు ఒకరికొకరు కేక్ తినిపించుకుని చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజలు, బాటసారులకు పెద్ద ఎత్తున స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. వేడుకల్లో ఏర్పాటు చేసిన తీన్మార్ డప్పు వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల దరువులకు అనుగుణంగా యువత, మెగా అభిమానులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. చిరంజీవి పాటలకు అభిమానులు స్టెప్పులు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. దీంతో రాయవరం సెంటర్‌లో సందడి నెలకొంది. అనంతరం భారీ ఎత్తున బాణాసంచా కాల్చి అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. బాణాసంచా వెలుగులు, డప్పుల మోతతో రాయవరం సెంటర్ ప్రాంతం మారుమోగిపోయింది. మెగాస్టార్ చిరంజీవి కేవలం సినీ నటుడిగానే కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా కూడా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. రక్తదానం, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాలకు చిరంజీవి ఇచ్చిన ప్రాధాన్యత ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. చిరంజీవి మరిన్ని సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, జనసేన నాయకులు ,బలిరెడ్డి గంగబాబు, బసా చిట్టిబాబు, బసా ప్రసాద్, బసా రాజా, తలారి శ్రీనివాస్, పేకేటి సుబ్రహ్మణ్యం,మొగలి రాజా, బాస బాబు, పర్ల రాజా తదితరులు పాల్గొన్నారు. అలాగే జనసేన పార్టీ వార్డు ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు, మెగా కుటుంబ అభిమాన సంఘాల ప్రతినిధులు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం ద్వారా తమ అభిమానాన్ని చాటుకున్నామని మెగా అభిమానులు తెలిపారు. అభిమాన నటుడి పుట్టినరోజు సందర్భంగా గొల్లప్రోలు పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. చిరంజీవి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా రాయవరం సెంటర్‌లో నెలకొన్న సందడి పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. అభిమానుల ఉత్సాహం, జనసేన నాయకులు--కార్యకర్తల భాగస్వామ్యంతో వేడుకలు ఘనంగా ముగిశాయి.

## పామిడి విలేకరులను వివాహానికి ఆహ్వానించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఈరోజు పామిడి పట్టణ టీడీపీ కార్యాలయం నందు లిగుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ . గుమ్మనూరు ఈశ్వర్ లి ఈ నెల 30వ తారీకున జరగబోయే తన సోదరి వివాహానికి రావాలని పామిడి పట్టణ మరియు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులను మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందించి వారిని ఆహ్వానించడం జరిగింది, అదేవిధంగా పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులకు వివాహ ఆహ్వాన పత్రికను అందించి తన సోదరి వివాహానికి కచ్చితంగా హాజరుకావాలని గుమ్మనూరు ఈశ్వర్ కోరడం జరిగింది... ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు...

## అంబాపురం శ్రీ అభయాంజనేయ స్వామికి విశేష పూజలు........



**చాగలమర్రి , ఆగస్టు 22( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం అంబాపురం గ్రామంలో ( మూడురాళ్ళపల్లె గ్రామం వెళ్ళే దారిలో ) శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రతి శనివారం వైభవంగా పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు శంకరాచారి తెలిపారు. పూజారి మారుతి ప్రసాద్ ఆధ్వర్యములో గణపతి పూ జ నిర్వహించారు. ప్రతి శనివారం దాదాపుగా 1000 మందికి పైగా రాత్రి అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భజన బృందంతో ప్రతి శనివారం భజన కార్యక్రమం చేస్తున్నారు. ఉభయదారులు శ్రీ నిత్యపూజ స్వామి ఫర్టీలైజర్స్ , ఫెస్టిసీడ్స్ మరియు సీడ్స్ ప్రొప్రైటర్ బొర్ర నాగ పద్మావతి మరియు కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఆలయ సభ్యులు పూజ అనంతరం ఉభయదారులకు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ శిక్షణా తరగతుల్లో 'మిషన్ మార్చి 2027' పై దిశానిర్దేశం



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు శనివారం మ్యాథ్స్ , సోషల్ సబ్జెక్టులకు సంబంధించిన ఒక రోజు స్కూల్ కాంప్లెక్స్ సబ్జెక్ట్ శిక్షణా తరగతులు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారులు వెన్నా శ్రీనివాస్, వెంకట శివప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సబ్జెక్ట్ బోధనలో సరికొత్త పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులందరికీ గుణాత్మక విద్యను అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాబోయే ఎస్ ఎస్ సి .మార్చి 2027 పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా "మిషన్ మార్చి 2027" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఎంఈఓలు స్పష్టం చేశారు. పాఠ్యాంశాల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. వారు కూడా చదువులో పురోగతి సాధించే విధంగా ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆశాభి, సీఆర్ఎంటీ ఆకుల రామకృష్ణ, మండల పరిధిలోని గణిత, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పెద్ద పాల్గొన్నారు.

## శ్రీ హనుమత్ వాహనం పై శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల ప్రాకారోత్సవము



**గుంతకల్లు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో శ్రావణ మాసం రెండో శనివారం సందర్భంగా శ్రీ హనుమత్ వాహనం పై శ్రీ సీతారామ చంద్ర స్వామి వార్ల ప్రాకారోత్సవము నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మేడేపల్లి విజయరాజు, ప్రధాన అర్చకులు కే రాఘవాచార్యులు, వేద పండితులు అర్చకులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న తనూజ




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం గ్రా వ్యవస్థాపకులు మరియు జాతీయ చైర్మన్ శ్రీ కాసల కోనయ్య సార్ కుమార్తె డాక్టర్ కాసల జయ తనూజకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో నిర్వహించుకోవాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తున్నాను. వైద్యురాలిగా సమాజంలో ఉత్తమ ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ కావాలని అలాగే. సేవలందించి ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా ఆ భగవంతుడు కోరుకుంటున్నాము. మంచి ఆయురారోగ్యాల ను ప్రసాదించాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రత్తిపాటి సురేష్ కుమార్ పామిడి మండలం. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ మండల చైర్మన్ సుబ్రహ్మణ్యం ఆచారి సరస్వతి

## గుంతకల్లు పురపాలక సంఘంను 48 వార్డులుగా విభజిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల

**గుంతకల్లు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశాల మేరకు గుంతకల్లు పురపాలక సంఘమును 48 వార్డులుగా విభజిస్తూ తుది గెజిట్ నోటిఫికేషన్ తేది: 22.08.2026 న విడుదల అయింది. ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.ఎస్. నం: 31, తేది: 03.02.1995 ప్రకారం, గెజిట్ నం: 444, అమరావతి వారు తేది: 22.08.2026న గెజిట్ విడుదల చేయడం జరిగిందని గుంతకల్లు మున్సిపల్ పురపాలక సంఘం కమిషనర్ లక్ష్మీదేవి శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయమైనది.



**ప్రజా జ్యోతి**
ప్యాపిలి మండలంలోని బోయించెరువుపల్లి గ్రామంలో జరిగిన కల్లూరి వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన గౌరవనీయులు డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి శ్రీ కోట్ల సుజాతమ్మ గారు...!!

## ఏలేశ్వరంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సత్యప్రభ శంకుస్థాపన

**--రూ.1.45 కోట్లతో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శ్రీకారం**
**--1, 2, 18, 20వ వార్డుల్లో అభివృద్ధి పనులు**



**కాకినాడ జిల్లా ఆగస్టు 22 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలో రూ.1.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శంకుస్థాపన చేశారు. పట్టణ నాయకులు బొదిరెడ్డి గోపి, అలమడ చలమయ్య,మూది నారాయణస్వామి కూటమి నాయకుల సమక్షంలో 1, 2, 18, 20వ వార్డుల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారం భించారు. ఆయా వార్డుల్లో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు వర్షపు నీరు, మురుగునీరు సక్రమంగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మె ల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. పట్టణాల అభివృద్ధే కూ టమి ప్రభుత్వ ధ్యేయమని,ఏలేశ్వరం పట్టణంలో రూ.1.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రకాష్,డీఈ ధర్మతేజ,ఏలేశ్వరం సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు,మాజీ కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,కోణాల వెంకట రమణ,జనసేన మండల్ ఉపాధ్యక్షుడు పలివెల వెంకటేష్,నాయకులు మామిడి లలిత,వైభోగుల సుబ్బారావు, రుచి రమేష్,రాయుడు చిన్నా,పెంద్ర శ్రీను,సామంతుల గోపి, కోట్ల కృష్ణ,కరోతు గాంధీ,పతివాడ అఖిలేష్,శిడగం బాలు,శశి స్వామి,బుగత శ్రీను,నీలి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తాదులకు వసతి గృహాల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్లు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం కసాపురం గ్రామం నెట్టు కంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం వసతి గృహాలు నిర్మించడానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు హాజరయ్యారు. ముందుగా పురోహితులు మరియు గుంతకల్లు పట్టణం మరియు మండల నాయకు లు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కసాపురం గ్రామంలో వెలిసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కసాపురం గ్రామంలో వెలిసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారికి నిత్యం పూజలు జరుగుతూ ఉంటాయి అలాగే ఇక్కడికే భక్తాదులు వస్తుంటారు కావున వారిని దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని ఉద్దేశంతోనే శనివారం భూమి పూజ చేయడం జరిగినది. అలాగే భక్తాదులకు వసతి గృహాలు ఏర్పడి చేసేందుకు సహాయ సహకారాల అందించిన ప్రతి ఒక్క దాతకు పేరు పేరునా కూటమి ప్రభుత్వం తరఫున హృదయపూర్వక ధన్యవాదములు తెలియ జేస్తున్నాను ఇంకా ఈ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవాలయం అభివృద్ధి చేసేందుకు నేను కృషి చేస్తానని తెలియజేస్తు న్నాను. ఈ కార్యక్రమంలో కసాపురం ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు మరియు గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగింది.

# మెగాస్టార్ బర్త్ డే.. ఐకాన్ స్టార్ స్పెషల్ విషెస్



మెగాస్టార్ చిరంజీవికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విషెస్ తెలిపారు. చిరు పుట్టినరోజు సందర్భంగా బన్నీ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. మన ఏకైక మెగాస్టార్ చిరుకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. ఆయనకు మనకు ఎంతో సపోర్ట్‌గా నిలిచారని.. మనలో ప్రతి ఒక్కరినీ ఆయన స్ఫూర్తితో ముందుకు నడిపించారని కొనియాడారు. అంతేకాకుండా చిరు ఫోటోను కూడా చేశారు. ఈ సందర్భంగా బన్నీ KKAVCF అంటూ క్యాప్షన్ కూడా రాసుకొచ్చారు. దీని అర్థం ఏంటంటే.. తెలుగులో కట్టె కాలే అంత వరకు చిరంజీవి ఫ్యానే అంటూ మరోసారి తన అభిమానం చాటుకున్నారు. ఇది చూసిన బన్నీ అభిమానులు సైతం మెగాస్టార్‌కు విషెస్ చెబుతున్నారు. కాగా.. చిరు బర్త్ డే సందర్భంగా బాబీతో చేస్తోన్న మూవీకి సంబంధించి బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రానికి కాకా అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సందర్భంగా ఫ్యాన్స్ కోసం అదిరిపోయే గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌తో మెగాస్టార్ అభిమానులు పండుగ చేసుకుంటున్నారు.

## 'డీసీ' సినిమా కోసం లోకేష్ కనగరాజ్ కష్టాలు.. గాయం అయినా తగ్గేదేలే!



దర్శకుడిగా కోలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, వరుస సంచలన విజయాలతో దూసుకుపోతున్న లోకేష్ కనగరాజ్ కేవలం మేకింగ్‌లోనే కాకుండా నటనలోనూ తన ప్రతిభను చాటుకుంటున్నారు. ముఖ్యంగా ఆయన 'ఇజ' చిత్రంలో ఒక విలక్షణమైన మరియు పవర్‌ఫుల్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఎంతగానో అలరించడమే కాకుండా ఘన విజయాన్ని అందుకున్నారు. అయితే తెరపై కనిపించిన ఆ కొన్ని నిమిషాల అద్భుతమైన నటన వెనుక ఆయన పడిన కష్టం, ఎదుర్కొన్న సవాళ్లకు సంబంధించిన విషయాలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సినిమాలోని పాత్ర డిమాండ్ మేరకు లోకేష్ కనగరాజ్ తన శరీరాన్ని పూర్తిగా మార్చుకోవాల్సి వచ్చింది. దీనికోసం ఆయన కఠినమైన డైట్ పాటిస్తూ, ముఖ్యంగా లోయర్ బాడీ వర్కవుట్స్ చేస్తూ శారీరకంగా విపరీతంగా శ్రమించారు. ఇందుకు సంబంధించిన ఒక మేకింగ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఆయన పడిన కష్టాన్ని చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ సమయంలో ఒక యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నప్పుడు ఊహించని ప్రమాదం జరిగింది. తీవ్రమైన స్టంట్స్ చేసే క్రమంలో ఆయనకు 'షోల్డర్ డిస్లొకేషన్' అయ్యింది. ఈ తీవ్రమైన గాయం వల్ల ఆయన చాలా నొప్పితో ఇబ్బంది పడ్డారు. సాధారణంగా అయితే ఎవరైనా షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చి విశ్రాంతి తీసుకునేవారు, కానీ లోకేష్ కనగరాజ్ మాత్రం సినిమా పట్ల, తన పాత్ర పట్ల ఉన్న అంకితభావంతో నొప్పిని సైతం లెక్కచేయకుండా షూటింగ్‌ను పూర్తి చేశారు. దర్శకుడిగా బిజీగా ఉంటూనే, మరోవైపు నటుడిగా ఇంతటి శారీరక శ్రమకోర్చి, గాయాలపాలైనా వెనకడుగు వేయకుండా ఆయన చూపించిన డెడికేషన్ చూసి సినీ ప్రముఖులు, తోటి నటీనటులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక నటుడిగా సక్సెస్ కావడానికి ఆయన ఎంత కష్టపడ్డారో ఈ ఘటనే నిదర్శనమని అభిమానులు కొనియాడుతున్నారు.

# అల్లు అర్జున్ 'రాకా'లో ఊహించని ప్రపంచం.. సెట్స్‌కు వెళ్లి షాకైన మంచు లక్ష్మీ!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రాకా' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అట్లీ తన గత చిత్రాలకు భిన్నంగా ఈసారి సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌ను ఎంచుకోవడంతో.. ఈ సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటికే అల్లు అర్జున్ లుక్, అట్లీ మేకింగ్ స్టైల్ గురించి రకరకాల వార్తలు వైరల్ అవుతుండగా.. తాజాగా నటి మంచు లక్ష్మీ చేసిన కామెంట్స్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. ఇటీవల మంచు లక్ష్మీ 'రాకా' షూటింగ్ జరుగుతున్న సెట్స్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది. అక్కడ జరుగుతున్న చిత్రీకరణను చూసి తాను ఆశ్చర్యపోయానని ఆమె చెప్పుకొచ్చారు. ముఖ్యంగా సినిమా కోసం సృష్టించిన ప్రపంచం, భారీ సెట్స్, విజువల్ ఎలిమెంట్స్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఇప్పటివరకు తాను చూడని ఒక కొత్త ప్రపంచాన్ని అక్కడ చూశానని మంచు లక్ష్మీ పేర్కొన్నారు. సినిమాలో భాగంగా కనిపించే కొన్ని జీవులు, ప్రాణుల డిజైన్లు కూడా తనను ఆశ్చర్యానికి గురిచేశాయని ఆమె వెల్లడించారు. దీంతో 'రాకా' సాధారణ యాక్షన్ సినిమా కాదనే విషయం మరింత స్పష్టమవుతోందనే చర్చ మొదలైంది. 'రాకా'ను సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మంచు లక్ష్మీ చేసిన వ్యాఖ్యలు సినిమాలోని ప్రపంచం ఎలా ఉండబోతుందనే ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కొత్త తరహా విజువల్స్, భారీ యాక్షన్ సీక్వెన్సులు, ఊహకు అందని క్రియేచర్స్‌తో దర్శకుడు అట్లీ ఒక ప్రత్యేకమైన ప్రపంచాన్ని సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు కమర్షియల్ ఎంటర్‌టైనర్లతో ప్రేక్షకులను ఆకట్టుకున్న అట్లీ.. ఈసారి సైన్స్ ఫిక్షన్ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. కథతో పాటు విజువల్ ఎక్స్‌పీరియన్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు చూడని విధంగా చూపించేందుకు అట్లీ ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. బన్నీ విభిన్న గెటప్స్‌లో కనిపించనున్నాడనే వార్తలు ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తిని పెంచాయి. యాక్షన్, ఎమోషన్, సైన్స్ ఫిక్షన్ అంశాలను కలిపి ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో 'పుష్ప' సినిమాతో సొంతం చేసుకున్న క్రేజ్‌కు తగ్గట్టుగానే ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్కేల్‌లో రూపొందించేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అల్లు అర్జున్, అట్లీ కలిసి ఎలాంటి విజువల్ వండర్‌ను సృష్టించబోతున్నారో తెలియాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం మాత్రం మంచు లక్ష్మీ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ 'రాకా'పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తున్నాయి.

## మెగా ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్.. విశ్వంభర అప్‌డేట్ ఇదే



చిరంజీవి హీరోగా వస్తోన్న సోషియో ఫ్యాంటసీ యాక్షన్ మూవీ 'విశ్వంభర'. ఈ మూవీకి బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ కావాల్సిన ఈ చిత్రం.. ఇప్పటి వరకు విడుదల కాలేదు. వీఎఫ్ఎక్స్‌పై ఎక్కువ సమయం కేటాయించడంతో విడుదల విషయంలో ఆలస్యమైంది. జూలైలోనైనా థియేటర్లకు వస్తుందనుకుంటే అదీ కూడా జరగలేదు. ఆ తర్వాత ఈ మూవీకి సంబంధించిన ఎలాంటి అప్‌డేట్ రాలేదు. ఇక ఫ్యాన్స్ కూడా విశ్వంభర చిత్రాన్ని మరిచిపోయేలా ఉన్నారు. కానీ తాజాగా మెగా అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు మేకర్స్. ఇవాళ మెగాస్టార్ బర్త్ డే కావడంతో ఎట్టకేలకు గుడ్ న్యూస్ చెప్పారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విశ్వంభర మూవీ ప్రత్యేక పోస్టర్ రిలీజ్ చేశారు. దీంతో పాటు ఒరిజినల్ సౌండ్ ట్రాక్ ఆడియో విడుదల చేశారు. దాదాపు ఓ నిమిషం పాటు ఉన్న ఈ ఆడియో మెగా ఫ్యాన్స్‌కు ఆకట్టుకుంటోంది. కాగా.. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ, ప్రమోద్, విక్రమ్ నిర్మిస్తున్నారు. ఈ మూవీలో మెగాస్టార్ సరసన త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు.

## 'ఇరుముడి'కి అదిరిపోయే ఓపెనింగ్.. తొలిరోజు కలెక్షన్లు ఇవే



రవితేజ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఇరుముడి'. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద జోరు చూపిస్తోంది. విడుదలైన తొలిరోజుకే భారీ వసూళ్లు రాబట్టింది. ఇండియాలో రూ. 14.80 కోట్లు నెట్ కలెక్షన్లు సాధించినట్లు సాక్‌నిల్క్ నివేదిక అంచనా వేసింది. ప్రపంచ వ్యాప్తంగా రూ. 24.20 కోట్లు గ్రాస్ వసూళ్లు సాధించినట్లు పేర్కొంది.

**ఏపీ తెలంగాణ నుంచే రూ. 15 కోట్లు**

తొలిరోజు 'ఇరుముడి' వసూళ్లలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి రూ. 15కోట్లు గ్రాస్ వచ్చినట్లు అంచనా. కర్ణాటక నంచి 1.5 కోట్లు, తమిళనాడు నుంచి రూ. 34 లక్షలు, మిగతా ప్రాంతాల నుంచి 36 లక్షలు వసూళయ్యాయి. దీంతో ఇండియాలో మొత్తం గ్రాస్ రూ. 17.20 కోట్లకు చేరింది. ఓవర్సీస్‌లో రూ. 7 కోట్ల గ్రాస్ రావడంతో ప్రపంచ వ్యాప్తంగా కలెక్షన్లు రూ. 24.20 కోట్లకు చేరాయి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,